www.prajadarbar.net

ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు,కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రసుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్,మెయిన్ రోడ్డు,ఉప్పల్,హైదరాబాద్

Phone & Fax: 040-27201814, 9440391525
Email:prajadarbar94@gmail.com

సంపుటి : 29, సంచిక : 321 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | SUNDAY, 28 APRIL 2024 | పేజీలు : 12+8, వెల : రూ.4.00

దేశంలో ఉగ్రవాదం తుదముట్టించాలి

మూడోసారి మోడీనే గెలిపించాలి

పోరుబందర్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు



పోరుబందర్, ప్రజాదర్బార్ :

వరుసగా మూడోసారి నరేంద్ర మోదీని భారత ప్రధానిని చేయాలని దేశ ప్రజలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. శనివారం పోర్ బందరులో బీజేపీ అభ్యర్థి మనుశుక్ మాండవ్యాకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా మాట్లాడారు. ముచ్చటగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ అవకాశం ఇస్తే.. ఆయన దేశంలో నక్సలిజానికి, ఉగ్రవాదానికి చరమగీతం పాడతారన్నారు. అయితే కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని బీజేపీ రద్దు చేసిందని.. అయితే ఆ ఆర్టికల్ రద్దును కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారని అమిత్ షా ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాశ్మీర్‌లో రక్త ప్రవాహం కోసమే రాహుల్ ఈ విధంగా వ్యవహరించారని అమిత్ షా ఆరోపించారు. గత అయిదేళ్లలో కాశ్మీర్‌లో ఒక్క రక్తపాత ఘటన కూడా చోటు చేసుకోలేదని అమిత్ షా ఈ సందర్భంగా దాహరించారు. అలాగే దేశంలో ఉగ్రవాదం, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ పని చేస్తున్నారనీ వివరించారు. అలాగే ప్రదానిగా మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు దేశంలో ఎలా ఉంది, మోదీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ఓ సారి ఆలోచించాలని ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. ఇక భారత్‌లో పుల్వామా, యూరీ ఘటనలకు పాక్ దుశ్చర్యలకు పాల్పడితే.. భారత్ మాత్రం సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా ఆ దేశానికి జవాబు ఇచ్చిందని ఈ సందర్భంగా అమిత్ షా గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ పాలనలో భారత్ ఆర్థిక పరిస్థితి 11వ స్థానంలో ఉండేదని.. కానీ మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్ ఆర్థిక పరిస్థితి 5వ స్థానానికి ఎగబాకిందన్నారు.

రిజర్వేషన్ల రద్దుకు బీజేపి కుట్రలు

పూర్తి హిందూరాజ్యంగా మార్చే కుయుక్తులు

దామాషా ప్రకారం రిజర్వేషన్లు మా సిద్ధాంతం

అందుకే కులగణన చేపట్టాలన్నది కాంగ్రెస్ నిర్ణయం

400 సీట్ల లక్ష్యం వెనక రాజ్యాంగం మార్చే కుట్ర

మీడియా సమావేశంలో సిఎం రేవంత్

హైదరాబాద్, ప్రజాదర్బార్ :

అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో బీసీలు 50శాతానికి పైగా ఉన్నారని, జనగణన చేసి వారికి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ దేశ రాజకీయాలను, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రభావితం చేసే అంశంపై విస్పష్టంగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు. దేశంలో రిజర్వేషన్లు కొనసాగాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. శనివారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమంగానో.. దౌర్జన్యంగానో.. 400 సీట్లు సాధించి రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలపైనే దాడి చేయాలని మోదీ, అమిత్ షా కంకణ బద్దులై ఉన్నారు. ...(మిగతా 4లో)

ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం ..

భవిష్యత్తులోనూ ప్రజల కోసం కొట్లాడుతాం

తెలంగాణ భవన్‌లో పార్టీ జెండా ఆవిష్కరణలో కెటిఆర్

హైదరాబాద్, ప్రజాదర్బార్ :

విజయాలకు పొంగిపోము, అపజయాలకు కృంగిపోమనేలా తమ ప్రస్థానం సాగుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల కోసం మాట్లాడుతూనే ఉంటాం.. కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణకు ఒక గొంతుక ఉండటం అవసరమని, తెలంగాణకంటూ ఉన్న ఒక ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అన్న జయశంకర్ సార్ మాటలు ఎప్పటికీ వాస్తవంగా నిలుస్తాయన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. 2001లో ఉన్న శూన్యం లాంటి వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బీఆర్ఎస్‌ను కేసీఆర్ ఏర్పాటు చేశారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ నడిపిన తెలంగాణ ఉద్యమం దేశంలోని అనేక రాష్ట్రాలకు, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక ఉద్యమాలకు ఒక దిక్సూచిగా, ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ...(మిగతా 4లో)

రఘురాం రెడ్డి భారీ విజయానికి కృషి

కార్యకర్తలకు ఖమ్మం మంత్రుల పిలుపు

పాలేరు, ఖమ్మం నియోజకవర్గ స్థాయి సమావేశం

పాల్గొన్న మంత్రులు పొంగులేటి, తుమ్మల

పాలేరు సమావేశానికి హాజరైన మాజీ మంత్రి సంభాని

ఖమ్మం, ప్రజాదర్బార్ :

ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మతోన్మాద బీజేపీ సర్కారును గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. ...(మిగతా 4లో)

మీతో నడుస్తా.. అందరికీ అండగా నిలుస్తా..

పటేల్ స్టేడియంలో వాకర్లతో కలిసి ప్రచారం

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి

ఖమ్మం, ప్రజాదర్బార్ :

అపుడే తెలతెలవారుతుండగా.. మెడలో కాంగ్రెస్ కండువా వేసుకుని.. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. వాకర్లతో అడుగులేస్తూ.. క్రికెట్ క్రీడా కారులతో కలిసి కాసేపు బ్యాటింగ్ చేసి.. ఉత్సాహం నింపారు. ...(మిగతా 4లో)

కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మేస్థితి లేదు

ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్‌ది మూడో స్థానమే

మార్నింగ్ వాకర్స్‌తో బండి భేటీ



కరీంనగర్, ప్రజాదర్బార్ :

కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలే నమ్మే పరిస్థితిలో లేరని కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. మార్నింగ్ వాకర్స్‌తో అక్కడ మాట్లాడారు. మోడీకి మద్దతు ఇవ్వాలని కోరారు. బండి సంజయ్ శనివారం ఉదయాన్నే కరీంనగర్ లోని ఓ కాలేజీ గ్రౌండ్‌లో మార్నింగ్ వాక్‌కి వెళ్లారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. 'దేశాన్ని అభివృద్ధి చేసే అభ్యర్థి కాంగ్రెస్ లో ఉన్నారా. కాంగ్రెస్ ను దేశం నమ్మడం లేదు. కనీసం పీఎం అభ్యర్థి ఎవరో కూడా తెలియదు. ఇక్కడ పోటీ చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కడి వారో తెలియదు. అలాంటి వారికి ఓటెలా వేస్తారు. కొండగట్టుకు, వేములవాడకు నిధులు ఇస్తాం అంటే మాజీ సీఎం కేసీఆర్ సహకరించలేదు. ...(మిగతా 4లో)

ప్రమాదంలో దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ

మోడీ గుప్పిట్లో రాజ్యాంగ వ్యవస్థలు

ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేసే కుట్ర

మేడిగడ్డ కుంగితే కెసిఆర్ బాధ్యతారహిత వ్యాఖ్యలు

కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపణ

వరంగల్, ప్రజాదర్బార్ :

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో ఉందని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై దాడి చేస్తుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. ప్రధాని మోదీ రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారని కడియం మండిపడ్డారు. దేశంలో ప్రజలకు ఉన్న స్వేచ్ఛా వాతావరణాన్ని లేకుండా చేసే కుట్ర మోదీ చేస్తున్నారని కడియం ...(మిగతా 4లో)

రవీంద్ర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థికి ఘన సన్మానం

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 27(ప్రజా దర్బార్):

నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలోని రవీంద్ర ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి తమ్మ రాజేంద్రప్రసాద్(అష్ట) గ్రామానికి చెందిన ఇటీవల ప్రకటించిన తెలంగాణ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 467 మార్కులతో తెలంగాణ రాష్ట్రంలోనే రెండో స్థానం సాధించాడు ఈ సందర్భంగా రవీంద్ర పాఠశాల యాజమాన్యం శాలువాతో పూర్వ విద్యార్థికి ఆసమ్ వార్ సాయినాథ్ మాట్లాడుతూ ,పూర్వ విద్యార్థి ఈ విధంగా మార్కులు సాధించడం అద్భుతం అని, ఇతర విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని, ఇంకా భవిష్యత్తులో మంచి ర్యాంకులు పొంది ఉన్నత శిఖరాలకు ఎదగాలని మా పాఠశాలలో చదివిన ఇలాంటి విద్యార్థులు ఎందరో ఉన్నతమైన మార్కులు సాధించాలని అన్నారు ఈ విద్యార్థికి ఎక్కువ మార్కులు రావడం మాకు మా పాఠశాలకు గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ ,చైర్మన్ భీమ్రావు దేశాయ్, డైరెక్టర్ పోతన్న యాదవ్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

సమన్వయంతో బిఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపిద్దాం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 27(ప్రజా దర్బార్) :

గతంలో లాగా బిఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేలా పార్టీని ప్రతి ఒక్కరు సమన్వయంతో ఎంపీ అభ్యర్థి అయిన ఆత్రం సక్కును గెలిపించుకుందామని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్ పిలుపునిచ్చారు.శనివారం ముధోల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాబోయే ఎన్నికల కొరకు కార్యకర్తలను దిశానిర్దేశం చేశారు. ఏ నాయకులు పార్టీని వదిలి వెళ్లిన నిరాశ చెందే అవసరం లేదని, పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ అభివృద్ధిని, ఆదరించిన ప్రజలు తమ వెంటనే ఉన్నారని గుర్తించుకోవాలని తెలిపారు. ఎవరెన్ని అవాంతరాలు సృష్టించిన బిఆర్ఎస్ ప్రస్థానం ఆగేది లేదన్నారు. బిఆర్ఎస్ కు ఎందరో ప్రజల అండదండలు ఉన్నాయన్నారు. ఇక నుండి ప్రతి రోజు పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల మధ్యలో ఉండాలని సూచించారు.గెలుపే లక్ష్యంగా అందరు సమన్వయంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ బండారి గంగాధర్, మాజీ సర్పంచ్ పోశెట్టి, నాయకులు అశోక్, దిగంబర్, విట్టల్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ, ఏప్రిల్ 27(ప్రజాదర్బార్)

వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ బిఆర్ఎస్ నాయకులు మజ్జిగపు సుధాకర్ రెడ్డి తండ్రి మజ్జిగపు పెదలింగారెడ్డి (వయస్సు 85 సంవత్సరాలు) అనారోగ్య సమస్యలతో నిన్న ఉదయం మరణించగా,విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు ఈరోజు ఉదయం శెట్టిపాలెం గ్రామానికి చేరుకునీ పెదలింగారెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుధాకర్ రెడ్డిని పరామర్శించారు. వారి వెంట వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ కట్ట మల్లేష్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు కాట్రగడ్డ రాజగోపాల్ రావు, నక్క నాగరాజు,బంటు రాము తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ సాధిస్తే ప్రస్తుతం దొంగల రాజ్య పాలన సాగుతుంది

ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ భారీ మెజార్టీతో గెలుస్తాడు

పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలో మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ శాసనసభ్యులు జీవన్ రెడ్డి

నిజామాబాద్ ఏప్రిల్ 27 ప్రజాదర్బార్ ప్రతినిధి

జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధన కోసం చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ గత తొమ్మిదేళ్లుగా తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజలు మళ్ళీ మార్పు కోరుకుంటున్నారు అంటే పాలన ఎలా ఉందో తెలుస్తుంది నీళ్లు లేక పంటలు ఎండిపోయి ఆత్మహత్యలు చేసుకుంటుంటే పట్టించుకునే నాధుడు కరువయ్యాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ నీ నియమించడం భారీ మెజార్టీతో గెలుస్తాడు అనేది శుభసూచకం అని ,తెలంగాణ రాష్ట్రాన్ని తమ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు సాధిస్తే ప్రస్తుతం దొంగల రాజ్యం ఏలుతుంది ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్సు తప్ప చేసింది ఏమీ లేదు .రైతుబంధు, రుణమాఫీ, కళ్యాణ్ లక్ష్మి, రైతు బోనస్ ఇవ్వడానికి చేత కాదు గాని బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పై లేనిపోని విమర్శలు చేస్తున్నారు. గ్రామంలో పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వచ్చిందని ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఎందుకు పోగొట్టుకున్నామని బాధపడుతున్నారు మళ్లీ సరే రావాలి కారే కావాలని గల్లీ గల్లీలో మండలాల్లో గ్రామాల్లో మళ్ళీ ఊపు అందుకుంటుంది ఏ లక్ష్యానికి అయితే తమ పార్టీ ఆవిర్భవించిందో ఆ లక్ష్యాన్ని ఒక్కొక్కటిగా గుర్తు చేసుకుంటూ తెలంగాణలో ఏ ఒక్కరికి కూడా సమస్యలు లేకుండా పూర్తి చేయాలని లక్ష్యంతో పనిచేస్తునం అని,ప్రజల్లో మార్పు మొదలైందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రస్తుతం లేరని విమర్శించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న పార్లమెంట్ అభ్యర్థులను ప్రతి ఒక్కరిని గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి, నగర మేయర్ దండు నీతూ కిరణ్, జడ్పీ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, సుజిత్ సింగ్ ఠాగూర్ , సత్య ప్రకాష్ , నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సీర్ప రాజు, ఏనుగదుల మురళి, కరపే రాజు, కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్ అధికారం ఖాయం ...

దేశమంతా గ్యారెంటీల అమలు

కేసీఆర్ పదెండ్లలో చేయని పనులు వంద రోజుల్లో చేశాం

ఎంపీగా ఆత్రం సుగుణను గెలిపించండి

పార్లమెంట్ ఇన్చార్జి శ్రావణ్ కుమార్ రెడ్డి

నిర్మల్,ఎప్రిల్27(ప్రజాదర్బార్,ప్రతినిధి)

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, దేశమంతా గ్యారంటీల అమలు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని పి సి సి ఉపాధ్యక్షులు,పార్లమెంట్ ఇంచార్జ్ శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నిర్మల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు తో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల పాలనలో కేసీఆర్ చేపట్టని అభివృద్ధి, సంక్షేమ పథకాలను వంద రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.
రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల సమయంలో ఏ రకంగా నైతే కష్టపడి పని చేసి అధికారంలోకి తీసుకొచ్చారో అదే రకంగా పార్లమెంట్ ఎన్నికలలో గెలుపునకు కృషి చేయాలని, శాసనసభ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన మూడు రోజుల నుండి అమలు చేయడం ప్రారంభించిన విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. మహిళలకు ఉచిత బస్సు సర్వీసు, ఉచిత కరెంటు, 500 కి గ్యాస్ సిలిండర్ విజయవంతంగా అమలు చేస్తున్నామని, ఆగస్టు 15వ తేదీలోగా రైతులకు రుణమాఫీ అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. హరీష్ రావు జిమ్మిక్కులు చేసి మాట్లాడుతున్నాడని రెండు పర్యాయాలు 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని, రాష్ట్రంలోని ఏ ఒక్క గ్రామానికి కూడా, ఏ ఒక్క రైతుకు కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసిన దాఖలాలు లేవు అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా రైతులకు 65 వేల కోట్ల రూపాయల రుణమాఫీని చేసింది, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఏవైతే హామీలను ఇస్తుందో వాటన్నిటిని చిత్తశుద్ధితో దేశవ్యాప్తంగా గతంలో అమలు చేసిన మాదిరిగా అమలు చేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుండి ఒక పేదింటి మహిళకు టికెట్ ఇచ్చి అభ్యర్థిగా నిలబెట్టిందని, ప్రజల పక్షాన పోరాటం చేసిన ఆత్రం సుగుణపై 52 కేసులు నమోదయ్యాయి, ప్రజల గొంతుకగా రైతులు, బలహీన వర్గాలు, శ్రామికుల గొంతుకగా పార్లమెంటులో వాని వినిపించాలంటే ఆత్రం సుగుణను ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. విభేదాలు విడనాడి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ ,నిర్మల్ ఎంపీపీ కొరిపల్లి రామేశ్వర రెడ్డి ,జెడ్పిటీసీ పత్తిరెడి రాజేశ్వర్ ,గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎర్రవోతూ రాజేందర్ ,మున్సిపల్ మాజీ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి ,పట్టణ అధ్యక్షులు నందేడపు చిన్ను,మాజీ ఎంపీపీ సాదా సుదర్శన్ ,మాజీ ఏఎంసీ చైర్మన్ చిలుక రమణ,దిలావర్పూర్ పార్టీ అధ్యక్షులు సాగర్ రెడ్డి ,అల్లూరి మల్ల రెడ్డి ,కౌన్సిలర్లు కత్తి నరేందర్ ,ఎస్సిరాజు,తారక రఘువీర్ ,కొంతం గణేష్ ,కత్తి సురేష్ ,పత్తి విజ్ఞతేజ,అడ్ప శ్రీకాంత్,ఈటల శ్రీనివాస్ ,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

హోమ్ ఓటింగ్ & పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 27, ప్రజాదర్బార్ ప్రతినిధి:

జిల్లాలో ప్రశాంతంగా హోమ్ ఓటింగ్ & పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో హోమ్ ఓటింగ్ & పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సదర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమకు వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో హోమ్ ఓటింగ్ ద్వారా 233 మంది వృద్దులు, 51 మంది దివ్యాంగులు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా 744 మంది ఎన్నికల సిబ్బంది

తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారని, వీరికి తేదీ మే3 నుండి మే 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తేదీ మే 3 నుండి 6 వ తేదీ వరకు హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. సిరిసిల్ల లోని గీతా నగర్ ప్రభుత్వ జెడ్పి హై స్కూల్ లో వేములవాడ లో న్యూ లైబ్రరీ బిల్డింగ్ నందు పోస్టల్ బ్యాలెట్ బూత్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారు 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి తమ వెంట తీసుకుని వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, హోమ్ ఓటింగ్ లో గోప్యత ను పాటించాలని నిర్ణీత నమూనా ఫారాలలో సమాచారాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి. గౌతమి, అర్.డి. ఓ లు రమేష్, రాజేశ్వర్ , డి డబ్ల్యు ఓ లక్ష్మి రాజం , సి.పి. ఓ. శ్రీనివాసా చారి , ప్రభుత్వ టీచర్లు ,ఇతర అధకారులు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ

మిర్యాలగూడ, ఏప్రిల్ 27(ప్రజాదర్బార్)

జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ప్రయాణికులకు బాటసారులకు మంచినీరు,మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.ప్రస్తుతము ఎండ తీవ్రతలు అధికం ఉన్నాయి.ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని ఎక్కువగా మంచినీరు మరియు మజ్జిగ కొబ్బరినీళ్లు,రాగి జావ,నిమ్మరసం,సబ్జా గింజలు వేసుకొని నీళ్ళు బాగా తాగాలని తెలియచేస్తూ ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేస్తే వడదెబ్బ కొట్టి అనారోగ్యానికి గురవుతారని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు.రాబోవు కాలంలో ఎండ తీవ్రతలు 50 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది. స్వచ్ఛంద సంస్థలు ఈ పరిస్థితులలో వివిధ కూడలిలలో ప్రయాణికులకు, బాటసారిలకు చల్లని నీరు ఏర్పాటు చేయాలని, కోరారు ఈ కార్యక్రమంలో ఫౌండర్ ఆఫ్ జనయేత్రి డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ గమనిక : ఉభయ రాష్ట్రాలలో ఉన్నటువంటి నా జనఏత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులకు తెలియజేయునది ఏమనగా మన ఫౌండేషన్ ఉన్న జిల్లాలలో వీలైనంతవరకు చలివేంద్రాలు మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల దాహార్తిని తీర్చాలని చేయాలని తెలియజేస్తున్నాను.

సంపాదకీయం

ఇవిఎంలపై సుప్రీం తీర్పు శిరోధార్యం !

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ఇవీఎంలపై పలు సందర్భాల్లో విపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఇవి ట్యాంపరింగ్ అవుతున్నాయని పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై ఎన్నికల సంఘం కూడా పలు సందర్భాల్లో అనుమానాలు నివృత్తి చేసింది. టెక్నీషియన్ల సమక్షంలో వాటి పనితీరును ప్రదర్శించింది. 140కోట్ల జనాభా వున్న భారత్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ వల్ల ప్రజాస్వామ్యం బలపడిందే తప్ప వెనకడగు వేయలేదు. గతంలో పదేళ్ల పాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ హయాంలో కూడా ఇవిఎంల ద్వారానే ఓటింగ్ జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఈ మధ్యే మోడీ అధికారంలోకి రావడం తో ఈ అనుమానాలు కావాలని రేకెత్తిస్తున్నారు. మోడీ పోటీచేసిన 2014లో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నది మరచిపోరాదు. 2019లో మాత్రమే మోడీ తన అధికారం ఉండగా మళ్లీ గగెలుపొందారు. ఇవిఎంలపై ఇలా అనుమానాలు వ్యక్తం చేయడం ద్వారా కొందరు తమ సంకుచిత రాజకీయాలను ప్రదర్శిం చారు. అలాగే మళ్లీ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని కొందరు వితండవాదం చేస్తున్నారు. బ్యాలెట్ బాక్సులు ఎత్తుకెళ్లడం, ఇంకు పోయడాలు,దాడులు చేయడం, వాహనాలను దారిమళ్లించడం వంటి ఎన్నో సంఘటనలు చూశాం. ఈ క్రమంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తాజా తీర్పు రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. ఇవిఎంలలో నమోదైన ఓట్లన్నింటినీ వీవీప్యాట్ స్లిప్పులతో నూటికి నూరుశాతం సరిపోల్చిన తరువాతే విజేతలను నిర్ణయించాలంటూ దాఖలైన పిటిషన్లను శుక్రవారం సుప్రీంకోర్టు కొట్టి వేసింది. రెండురోజుల పాటు విచారణ జరిపి, సరిగ్గా తొలిదశ పోలింగ్ ముందురోజున తీర్పును రిజర్వు చేసిన ఇద్దరు న్యాయమూర్తులూ పదిరోజుల్లోనే దానిని ప్రకటించడం ద్వారా వారు ఈ కేసుకు ప్రాధాన్యానికి ఇచ్చి దేశ గౌరవాన్ని నిలిపారనే చెప్పాలి. అదే సందర్భంలో ఇలాంటి కేసులు వేసే వారికి కూడా హెచ్చరిక చేశారు. ఈవీఎంలమీద నిరసన ప్రదర్శనలు, చర్చాకార్యక్రమాలు జరుగుతుం డటం, ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి ప్రముఖులు లేఖలు రాయడం వంటి పరిణామాల నేపథ్యంలో పిటిషన్ల విచారణ, తీర్పు ప్రకటన త్వరితంగా రావడం అత్యవశ్యకమని సర్వోన్నత న్యాయస్థానం భావించి ఉంటుంది. లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న వేళ 'ఈవీఎం-వీవీప్యాట్ల లెక్కింపు'నకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ లలో పోలైన అన్ని ఓట్లను మొత్తం వీవీప్యాట్ల స్లిప్పులతో అంటే స్లిప్పులతో సరిపోల్చాలంటూ దాఖలైన అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేసింది. బ్యాలెట్ పద్ధతిలోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ దాఖలైన మరో పిటిషన్‌ను కూడా న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం తీర్పును వెలువరించింది. వివి ప్యాట్ల లెక్కింపు అంటే ఓ రకంగా బ్యాలెట్ లెక్కింపు లాంటిదనే గుర్తించాలి. ఇవీఎంలతో వీవీప్యాట్ స్లిప్పులన్నింటినీ పోల్చి చూడాల్సిన పని లేదు. స్లిప్పులను తీసుకుని ఓటరు మరో బాక్స్‌లో వేయాల్సిన అవసరం కూడా లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రొటోకాల్స్, సాంకేతికంగా ఈవీఎంల పనితీరు తదితర అంశాలను క్షుణ్నంగా పరిశీలించి.. అధికారులను అడిగి అన్ని వివరాలను తెలుసుకున్నాకే ఈ తీర్పు చెప్తున్నామని న్యాయమూర్తులు ప్రకటించారు. ఇవీఎంలతో వీవీప్యాట్ స్లిప్పులను వందశాతం సరిపోల్చాలని వచ్చిన పిటిషన్లు సరికాదని ధర్మాసనం తేల్చింది. అయితే ఇవీఎంలలో ఎన్నికల గుర్తులను లోడ్ చేశాక ఆ యూనిట్‌ను సీల్ చేయాలి. అనంతరం వీటిని కంటైనర్లలో భద్రంగా పెట్టాలి. పలితాలు వెలువడిన కనీసం 45 రోజుల వరకు ఈవీఎంలతో పాటు, వీవీప్యాట్లను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చాలని ఇసిని ఆదేశించడం గమనార్హం. ఎన్నికల్లో రెండు, మూడు స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తే, వాటిని తనిఖీ చేసుకోవచ్చని కూడా సూచించింది.ఇవీఎంలలోని మైక్రోకంట్రోలర్‌లో బర్న్ చేసిన మెమొరీని ఈవీఎం తయారీదారులైన ఇంజినీర్ల సాయంతో అభ్యర్థులు ఈ తనిఖీలు నిర్వహించుకోవచ్చన్న వెసులబాటును కూడా సుప్రీం ధర్మాసనం కల్పించింది. కంట్రోల్ యూనిట్‌లోని 5 శాతం ఈవీఎంలను, వీవీప్యాట్లను సరిపోల్చుకొని ఈ విధంగా తనిఖీ చేయించుకోవచ్చని తెలిపింది. ఇలాంటి తీర్పుతో మన ప్రజాస్వామ్యం మరింత బలపడిందనే చెప్పాలి. ఇవిఎంలతో కర్నాటక, తెలంగాణల్లో అధికారం దక్కించు కున్న కాంగ్రెస్ అగ్రనేతలు ఇప్పుడు దీనికి సమాదానం చెప్పాలి. అక్కడా ట్యాంపరింగ్ జరిగిందని ఆరోపించాల్సి ఉంటుందా అన్నది చెప్పాలి. ఈవీఎం వ్యవస్థమీద న్యాయమూర్తులు అపరిమిత విశ్వాసాన్ని వెలిబుచ్చారు. ఇద్దరు న్యాయమూర్తులు వేర్వేరు తీర్పుల్లో ఏకాభిప్రాయాన్ని ప్రకటించడం మరీ విశేషం. పిటిషన్‌దారులు వెలిబుచ్చిన అన్ని అభ్యంతరాలు, అనుమానాలు, చేసుకున్న విన్నపాలు అన్నింటినీ కొట్టివేస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేయగం గమనార్హం. బ్యాలెట్ పేపర్ వాడిన రోజుల్లో దేశం ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నది. బూత్‌ల స్వాధీనం, బ్యాలెట్ పత్రాలను నాశనం చేయడం వంటివి చాలా జరిగాయి. ఈవీఎంలు వచ్చిన తరువాత ఆ తరహా అక్రమాలకు పూర్తిగా తెరపడింది. అంతమాత్రాన ఈవీఎంలను ఎంతమాత్రం అనుమానించకూడదని ఏమీ లేదు. వాటిని ట్యాంపర్ చేయవచ్చునన్న వాదనలు, ప్రదర్శనలు జరుగుతున్నప్పుడల్లా ఎన్నికల సంఘం ఖండిస్తూ వస్తున్నది. గుడ్డిగా ఒక వ్యవస్థను అనుమానించడం సరైనది కాదని న్యాయమూర్తులు అన్నారు. సాంకేతిక అంశాలను, నమోదైన డేటాను పరిశీలించిన తరువాత ఈవీఎంలపై అనుమానాలు సహేతుకమైనవి కావని నిర్ధారణకు వచ్చినట్టుగా న్యాయమూర్తులు ప్రకటించారు. కొందరు స్వార్థపరశక్తులు ఈ దేశం సాధించిన విజయాలను తక్కువ చేయాలని చూస్తున్నారని, అభివృద్ధిని బలహీనపరచేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి ప్రయత్నాలను మొగ్గలోనే తుంచేయాలని ఒక న్యాయమూర్తి ఆగ్రహించారు. 97కోట్ల మంది ఓటర్లున్న దేశంలో నూరుశాతం పేపర్‌స్లిప్పులను సరిపోల్చడం అసాధ్యం. ఇలాంటి పరిస్థితుల్లో అనుమానాలు పక్కన పెట్టి, వాటిని నివృత్తి చేసుకోవాలన్న సుప్రీం ధర్మాసనం సూచనలు శిరోధార్యం.

కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణకు అడుగడుగునా మోసం

జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి.

నియోజకవర్గంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

ప్రజాదర్బార్, యాచారం, ఏప్రిల్ 27:

తెలంగాణ రాష్ట్ర తొలి దశ ఉద్యమం నుండి మొదలుకొని నేటి వరకు కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలో తెలంగాణకు అడుగడుగున మోసమే జరిగిందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం రోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణను ఆంధ్రాలో కలిపి మొదట మోసానికి తెరతీసింది కాంగ్రెస్ పార్టీ అని తొలిదశ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో 369 మంది తెలంగాణ ఉద్యమకారులను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. పెద్దమనుషుల ఒప్పందం, సజల్ ఆలీ కమిషన్ సిఫార్సులు, 610 జీవో అమలు చేయకుండా ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఉద్యమాన్ని ప్రారంభించి 14 సంవత్సరాలు మడమతిప్పని పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. కేసీఆర్ ఉద్యమాన్ని నీరు కార్చడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో కుట్రలు పడిందని, ఉద్యమ పార్టీని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కుట్రలను ఛేదించి రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ 10 ఏళ్లలో అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో మోసపోయిన ప్రజలు, నాలుగు నెలల వ్యవధిలోనే కాంగ్రెస్ మోసాలను తిరిగి గుర్తించారని చెప్పారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడు గా బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ఎల్లకాలం ఎదుగుతుందని పార్లమెంటు ఎన్నికల్లో మెజారిటీ స్థానాలలో విజయం సాధించబోతున్నామని ఆయన అన్నారు. స్వార్థ నాయకులు ఒకరిద్దరు పార్టీ వీడి వెళ్లిపోయిన బిఆర్ఎస్ పార్టీకి వచ్చే నష్టమేమీ లేదని వారు చరిత్రహీనులుగా నిలిచిపోతారని ఆయన వారిపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ కృపేష్, యాచారం జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, పార్టీ మండల అధ్యక్షులు బుగ్గ రాములు, కిషన్ గౌడ్, కర్నాటి రమేష్ గౌడ్, చీరాల రమేష్, మున్సిపల్ అధ్యక్షులు కొప్పు జంగయ్య, అల్వాల వెంకటరెడ్డి, పాశం దామోదర్, కళ్యాణ్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు జక్కా రామ్ రెడ్డి, ఆకుల యాదగిరి, పోరెడ్డి నరసింహారెడ్డి, కందడి లక్ష్మారెడ్డి, బూడిద రామ్ రెడ్డి, కోట వెంకటరెడ్డి, గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, బస్సు పుల్లారెడ్డి, బహదూర్ నాయక్, గోవర్ధనం ప్రవీణ్, రాజు గౌడ్, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి వర్కర్స్ జీతాలు వెంటనే విడుదల చేయాలి

నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:

గత రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్న అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, ఆయాల జీతాలను వెంటనే విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పసిపిల్లలకు ప్రభుత్వం నుంచి వచ్చే పోషకాహారం అందించడమే కాకుండా, ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులను ఉదయం నుంచి సాయంత్రం వరకు అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల బాగోగులను చూస్తూ వారి ఆలనా పాలనలో ఆటపాటలలో ప్రధాన పాత్ర వహిస్తున్న అంగన్వాడీలకు గత రెండు నెలల కాలంగా జీతాలు రాకపోవడం బాధాకరమని తక్షణమే ప్రభుత్వ స్పందించి వారి జీతాలు విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో తమ జీతాలు పెంచాలని అంగన్వాడీలు సమ్మెబాట పట్టారని అయినప్పటికీ ఆనాటి ప్రభుత్వం స్పందించలేదని కానీ నేడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంపై అంగన్వాడీలు ఆయాలు హెల్పర్లు అనేక ఆశలు పెట్టుకొని ఉన్నారని, ఇప్పటికైనా తమ వేతనాలు పెరుగుతాయని ఆశిస్తే వేతనాలు పెరగకపోగా ఉన్న జీతం కూడా రాక రెండు నెలలు దాటిందని, తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థ ఔట్సోర్సింగ్ వ్యవస్థ రద్దు పరచి అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడ్డాక నిత్య జీవిత అవసర వస్తువుల ధరలుమూడు రెట్లు పెరిగాయని పెరిగిన జీవిత అవసరాలకు తగు విధంగా జీతాలు సవరించాలని ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అంగన్వాడీలకు ఆశా వర్కర్లకు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తారీకునే జీతాలు చెల్లించాలని, జీతాలతో పాటు గత 4 నెలలుగా పెండింగులో ఉన్న గ్యాస్ బిల్లులు టి ఏ లు కూడా చెల్లించాలని ఇప్పటికే అంగన్వాడీల బతుకులు దుర్భరంగా మారాయని, రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్నారని అంగన్వాడీలకు జీతాలు ఇచ్చేందుకు నిధులు సరిపోవటం లేదా అని ఆయన ప్రశ్నించారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

కాంగ్రెస్ పార్టీలోకి చేరిన "కట్ట వెంకటేష్ గౌడ్"

కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన "ఎమ్మెల్యే శంకర్"

షాద్ నగర్ 27 ఏప్రిల్ (ప్రజాదర్బార్):-

బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కట్ట వెంకటేష్ గౌడ్ ఏట్టకేలకు మళ్లీ సొంత పార్టీలోకి వచ్చారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కట్ట వెంకటేష్ గౌడ్ గతంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడుగా, ఎంపీటీసీగా కూడా పనిచేశారు. కట్ట వెంకటేష్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వంకు చాలా సన్నిహితంగా ఉంటారు. ఎట్టకేలకు తిరిగి కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. కట్ట వెంకటేష్ గౌడ్ సోదరుడు శ్రీనివాస్ గౌడ్ శ్రీధర్ గౌడ్ తదితర సోదరులు కూడా పార్టీలో చేరారు. గ్రామం నుండి రేపు పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, అగ్గనూరు బస్వమప్ప, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్ అసోసియేషన్ బిల్డింగ్‌లో లయన్స్ క్లబ్ ప్రత్యేక సమావేశం

నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:

లయన్స్ క్లబ్ ను డెవలప్మెంట్ చేయట లయన్స్ క్లబ్ తరుపున చెసిన సెవలు క్లబ్ సభ్యుల డెవలప్మెంట్ వివరాలు గరిడేపల్లి, పాలక వీడు మండల కేంద్రంలో నుతన లయన్స్ క్లబ్ ఏర్పాటు చేయుట గురించి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, కొణతం సీత రాంరెడ్డి, బట్టు మధు, సుంకరి క్రాంతి కుమార్ లయన్స్ క్లబ్ సభ్యులు విశ్వనాథం, గుండా సత్యనారాయణ, కోటేశ్వరరావు, రామకృష్ణ, వెంకటరెడ్డి, విశ్వనాథం, షేక్ యూసఫ్, లుకాసు సురేష్, శంకరాచారి, ధనుంజయ నాయుడు, శీను, లయన్స్ మిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

సమావేశంలో కార్యకర్తలతో దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే

హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి , షాద్ నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

షాద్ నగర్ 27 ఏప్రిల్ (ప్రజాదర్బార్):-

మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో నిర్వహించవలసిన కార్యక్రమాలను గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ శాసన సభ్యులు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి , కొత్తూరు మాజీ జడ్పిటిసి సభ్యులు శ్యాంసుందర్ రెడ్డి , పార్లమెంట్ ఎన్నికల షాద్ నగర్ ఇన్చార్జ్ మధుసూదన్ రెడ్డి అదేవిధంగా మండలాల జడ్పిటిసి మరియు ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, మండల సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్స్, మున్సిపల్ ఇన్చార్జిలు, కాంగ్రెస్ బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, మహిళా కాంగ్రెస్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

మొదటి పేజీ తరువాయి

రఘురాం రెడ్డి భారీ విజయానికి కృషి

శనివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఖమ్మం, టీ సీ వీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో మంత్రులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని..లోక్‌సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని అన్నారు. నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. అధికార మధం, అహంకారం తో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలగాంణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు. పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవగా.. లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు.

మీతో నడుస్తా.. అందరికీ అండగా నిలుస్తా..

ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోయారు రఘురాంరెడ్డి. సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచార పర్వం మొదలెట్టారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మువ్వా విజయ బాబు, నిరంజన్ రెడ్డి లతో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ వాకింగ్ చేస్తున్న వారితో కలిసి ..ముందుకు నడుస్తూ.. అక్కా, అన్నా అంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. హస్తం గుర్తుపై ఓటేసి.. తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. మైదానంలో క్రీడాకారులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడి, ఇండోర్ షటిల్ కోర్టులో గేమ్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచారు. మైదానం లో సీపీఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, సుబ్బారావు తదితరులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి వాకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజాసేవకే పోటీ చేస్తున్నానని, అందరికీ అండగా ఉండాలని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మొహమ్మద్ జావిద్, కార్పొరేటర్లు చావా నారాయణ, మిక్కిలినేని మంజుల నరేందర్, నాయకులు కొత్త సీతారాములు, కొప్పుల చంద్రశేఖర రావు, మద్ది కిషోర్ రెడ్డి, హుస్సేన్, వ్డడెబోయిన శ్రీనివాస్, నెల్లూరు చంద్రయ్య, వాకర్స్ క్లబ్ బాధ్యులు మలీదు నాగేశ్వరరావు, కేతినేని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మేస్థితి లేదు

కేసీఆర్‌కు వినోద్ ఎందుకు లేఖ రాయలేదు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు మూడో స్థానమే. కొన్ని చోట్ల ఆ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవు. ఎన్నికలు ఉన్నప్పుడే కేసీఆర్ అలారం పెట్టుకుని నిద్ర లేస్తారు' అని సంజయ్ అన్నారు.ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ మోసగించిందని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. తమ మేనిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీత అని చెప్పారన్నారు. గతంలో హామీలు నిలబెట్టుకోనందుకే భారాసను ప్రజలు బొందపెట్టారని దుయ్యబట్టారు. మహిళల ఖాతాల్లో రూ.2,500 జమ చేసినట్లు కాంగ్రెస్ ఆధారాలు చూపాలి. ఆసరా పింఛన్లు రూ.4 వేలు, విద్యార్థులకు భరోసా కార్డులు ఇచ్చినట్లు చూపితే పోటీ నుంచి తప్పుకోవడానికి నేను సిద్ధం. నిరూపించలేకపోతే మీరందరూ పోటీ నుంచి వైదొలుగుతారా? ఎల్లుండి(సోమవారం) వరకు నిరూపిస్తే నామినేషన్ విత్ డ్రా చేసుకుంటా. లేదంటే 15 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ నుంచి విరమించుకుంటుందా?అని బండి సంజయ్ సవాల్ విసిరారు.

ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం ..

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ జెండాను కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సహకారంతోనే రాష్ట్రం సహకారమయిందని, పార్టీ తరఫున ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేమన్నారు. సమైక్యవాద శక్తుల కుట్రలను ఛేదించి తెలంగాణ ప్రజల గొంతుకను అన్ని చట్టసభల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) వినిపించిందని చెప్పారు. సాధించుకున్న తెలంగాణకు సరైన నాయకత్వం కేసీఆర్‌దే అని 2014లో తమ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని చెప్పారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు, అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేశామని వెల్లడించారు. తెలంగాణలో సాధించిన ప్రగతిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలన్న ఒక సదుద్దేశంతో పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చి జాతీయ పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు.

ప్రమాదంలో దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ

శ్రీహరి ఆరోపించారు. మేడిగడ్డ కుంగితే కెసిఆర్ బాధ్యతారహితంగా మాట్లాడరని మండిపడ్డారు. కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అన్నారు. హనుమకొండలో తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 400 సీట్లు గెలవాలని దేశంలోని మీడియా వ్యవస్థను మోదీ తన గుప్పిట్లో పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రసంగంలో హిందువు, ముస్లింలు వేరు, హిందువులు, క్రిష్టియన్లు వేరు అనే విధంగా మోదీ దిగజారి మాట్లాడుతు న్నారని కడియం శ్రీహరి మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మారుస్తాం, అంబేద్కర్ సిద్ధాంతాల్ని వాదాన్ని అనగదొక్కుతామనే విధంగా మాట్లాడుతున్నారని శ్రీహరి అన్నారు. ఎన్నికలు దేశానికి పరీక్ష సమయమని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పది సంవత్సరాల పాలనలో దేశంలో దళితులు, ముస్లింలు, క్రిష్టియన్లు, మహిళలపై దాడులు పెరిగాయని శ్రీహరి ఆరోపించారు. ఓటు ద్వారా బీజేపీ మతతత్వ వాదాన్ని అడ్డుకోవాలని ఆయన అన్నారు. దేశంలో ఏ వర్గానికి మేలు చేశారో సమగ్ర అభివృద్ధికి చేసిన కార్యక్రమాలు ఏమిటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు అన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేయిసినవేనని ఆయన అన్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు పది సంవత్సరాలలో 20 కోట్ల ఉద్యగలు ఎక్కడిచ్చారు, ఎవరికిచ్చారో చెప్పాలన్నారు.

రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు

ఇందులో భాగంగానే దేశం నలుమూలలా తిరుగుతూ అన్ని రకాల వ్యవస్థలు, సంస్థల్ని ఉపయోగించుకొని ముప్పేట దాడి చేస్తున్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత భాజపాపై .. కాంగ్రెస్ స్పష్టమైన ఆరోపణలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రశ్నలకు ఇప్పటి వరకు నరేంద్రమోదీ, అమిత్ షా, జేపీ నడ్డా సమాధానం చెప్పలేదు. ప్రజాస్వామ్య విలువలు, విధానాలకు విరుద్ధంగా వారు వ్యవహరిస్తున్నారుని రేవంత్ మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్ మనువాద విధానాన్ని అమలు చేయాలని వారిద్దరూ ప్రయత్నిస్తున్నారు. వివిధ కులాలు, వర్గాలు ఉంటే హిందువులు ఏకతాటి మీదకురారు అనేది భాజపా కుట్ర. రిజర్వేషన్లు రద్దు చేస్తే.. వేర్వేరు కులాలు, వర్గాల ప్రస్తావన లేకుండా పోతుందనేది ఆ పార్టీ ఆలోచన. వచ్చే ఏడాదికి ఆర్ఎస్ఎస్ స్థాపించి వందేళ్లు అవుతుంది. 2025 నాటికి రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు రద్దు చేయాలనేది ఆర్ఎస్ఎస్ లక్ష్యం. రాజ్యాంగాన్ని మార్చాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అందుకే 400 సీట్లలో గెలిపించాలని మోదీ పదే పదే కోరుతున్నారు.

బి ఆర్ ఎస్ తో నే అభివృద్ధి సాధ్యం - రజని లక్ష్మారెడ్డి

నాచారం, ఏప్రిల్ 27 (ప్రజాదర్బార్ ప్రతినిధి)

మల్కాజిగిరి పార్లమెంట్ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని నాచారం డివిజన్ లోని సావర్కర్ నగర్, హనుమాన్ నగర్ లలో శనివారం భారత రాష్ట్ర సమితి 23వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రజిని లక్ష్మారెడ్డి హాజరయ్యి బి ఆర్ ఎస్ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రజని లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కె సి ఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందింది తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి గెలిచిందని, కాంగ్రెస్ పై ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభమైందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ కారు గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, డివిజన్ ప్రెసిడెంట్ మేకల ముత్యం రెడ్డి, టేకులపల్లి రామచందర్, భూపాల్ రెడ్డి,కట్ట బుచ్చన్న, గుజ్జారి చంద్రశేఖర్,అశోక్, దేవులపల్లి యాదగిరి, వాసు, మహిళా అధ్యక్షురాలు ప్రీతి రెడ్డి,బాలమణి,కామేశ్వరి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఉప్పల్ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమం

ఉప్పల్: ఏప్రిల్ 27(ప్రజాదర్బార్ ప్రతినిధి)

ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నృత్యోదయ కూచిపూడి డాన్స్ అకాడమీ వారు ప్రముఖ నాట్య గురువు డాక్టర్ ప్రసన్న రాణి జన్మదినం పురస్కరించుకొని వారి శిష్య ప్రశిష్యులు "రస రమ్య తరంగిణి" గ నృత్య ప్రదర్శనలతో నిర్వహించారు. వినాయక కౌతం, గోవర్ధన గిరిధారి, కళింగ నర్తన, జాలరులు కురియగా, జతిస్వరం, జనుత శబ్దం, కొలువైతివారంగా సాయి, భామాకలాపం, అష్టలక్ష్మి , నవదుర్గలు మొదలైన అంశాలను స్వాతి, శ్లోక, పూర్ణిక, మనవి , వర్ష, లక్ష్య, అక్షయ, సుస్మిత , గాయత్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువులు డాక్టర్ ఎస్ పి భారతి ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

రాగిడి లక్ష్మా రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు



ఉప్పల్: ఏప్రిల్ 27 (ప్రజాదర్బార్ ప్రతినిధి)

వాసవినగర్,కామక్షిపురం,వివేక్ నగర్ లో రామంతపూర్ డివిజన్ లోని, మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు అధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం లో భాగముగ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు మన స్థానిక నాయకుడు రాగిడి లక్ష్మా రెడ్డి కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కొరారు .. తదనంతరం మెయిన్ రోడ్, హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ దగ్గర బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు పార్టీ జండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ముస్తాక్ -డివిజన్ ప్రెసిడెంట్,బిఆర్ఎస్ సినియర్ నాయకులు - రేపాక కుమారస్వామి,మధుసూదన్ రెడ్డి ,జంగయ్య,శ్రీనివాస్ రెడ్డి ,సురం శంకర్,బొసాని పవన్,జహంగీర్,డాన్ శ్రీను,శంకర్ అన్న ,దయాకర్ రెడ్డి , మద్దూరి శ్రీనివాస్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి,ధనుంజయ్ గౌడ్,సాగర్,రవి ,చేగురి శ్రీను,ఆనంద్ యదవ్ , టోనీ ,అపిల్ శ్రీనివాస్,రామచంద్ర చారి , గొపి చారీ ,వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి , సంధ్య ,జానకి, స్వప్నా ,రాధమ్మ ,కుర్న లక్ష్మి,మంజుల, విజయలక్ష్మి , భాగ్య ,సబితా,ఉద్యమ కారులు, సీనియర్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలొ పాల్గొన్నారు.

రక్తదానం చేయండి! ప్రాణదాతలు కండి ! హబ్సిగూడ కార్పొరేటర్

ఉప్పల్: ఏప్రిల్ 27 (ప్రజాదర్బార్ ప్రతినిధి)

ఉప్పల్ సర్కిల్ హబ్సిగూడ డివిజన్ లోని గోఖ్లె నగర్లో గల కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, పీవీ నరసింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం జరిగింది. సుమారు 50 మంది దాతలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడతూ వేసవికాలంలో రక్తపు నిలువలు చాలా తక్కువగా ఉంటాయని , రక్తం దానంతోఎంతోమంది అభాగ్యులకు ఆసరా అవుతుందని అన్నారు. ఒకరి దానం-మరొకరి ప్రాణం. రక్తదానం చేయండి ప్రాణదాతలుకండి పిలుపునిచ్చారు. రక్త దాతలకు ప్రశంసా పత్రాలు అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ హరీష్ కక్కిరేణి హరీష్, డాక్టర్ భరత్, నాయకులు సంజయ్ పటేల్, న్యాలకొండ సుమన్ రావు ,చెల్లోజు ఎల్లాచారి, గడ్డం సాయికిరణ్, దారం వెంకటేష్ గుప్తా, చింతకింది ప్రవీణ్, రమేష్ నాయక్ , భరత్ ,శశి కుమార్ ,బొడ్డుపల్లి వెంకటేష్ , ట్రస్ట్ ప్రతినిధులు , ప్రసాద్, అనిత శ్రావణ్, పాల్గొన్నారు.

షిర్డీ సాయిబాబా ఆలయంలో రజతోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు



ఉప్పల్: ఏప్రిల్ 27(ప్రజాదర్బార్ ప్రతినిధి)

శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ లోని ధర్మపురి కాలనీలో వెలసిన శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో మూడు రోజుల పాటు రజతోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నెల 28 నుంచి30 వరకు మూడు రోజుల పాటు ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. 28 న ఆదివారం చవితి మూల నక్షత్ర సమయాన ఉదయం 5 గంటలకు సాయిబాబా కాకడ హారతితో బ్రహ్మోత్సవాలు మొదలవుతాయని ట్రస్టు బాధ్యులు ప్రెసిడెంట్ ఎం మధుకర్ రెడ్డి సాయిబాబా గుడిలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వివరాలందించారు. శ్రీ షిరిడి సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయ నిర్మాణం ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు అయిందని వారు తెలియజేశారు. విశేష పూజల అనంతరం ధ్యాన పూర్వక అష్టోత్తర కలశారధన,

ఈనెల 28 నుంచి 30 వరకు
శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు

సహస్ర ఘటారాధన పూజలు జరుగుతాయి. తర్వాత 108 ద్రావ్యాద్రి కళశాలతో సాయిబాబాకు అభిషేకం జరుగుతుంది. అనంతరం లక్ష్మీ గణపతి హోమం, సరస్వతి మంత్ర హోమం, సర్పదోష నివారణ హోమం, సంపూర్ణ నవ గ్రహ హోమం, నక్షత్ర శాంతి హోమం, మహా సుదర్శన హోమం జరుగనున్నాయి. మధ్యాహ్నం ప్రసాద వితరణ కార్యక్రమం వుంటుంది. సాయంత్రం సర్పదోష సామూహిక పూజ, అమ్మ వారికి లక్ష పుష్పార్చన వుంటాయి. మరుసటి రోజు సోమవారం ఈ నెల 29 చవితి నాడు గోపూజ, అష్టోత్తర శతకలశారాధన, పరిచార దేవతా హోమాలు నిర్వహించబడతాయి. సాయంత్రం పరివార దేవతా హోమాలు జరుగుతాయి. రాత్రి శివుణికి లక్ష బిల్వార్చన పూజలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలలో మూడో రోజు, ఆఖరు రోజైన 30 తేదీన సాయిబాబా వారికి

సహస్ర ఘటాభిషేకం జరుగుతుంది. అనంతరం సద్గురు సాయినాథ హోమం, ఆంజనేయస్వామి హోమం, మహా పూర్ణ హారతి నిర్వహిస్తారు. మద్యాహ్నం మహా కుంభాభిషేకం జరుగుతుంది. సాయంత్రం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం జరిపిస్తారు. సాయంత్రం ఆరు గంటలకు సాయి బాబా వారికి సామూహిక భస్మార్చన కావిస్తారు. అనంతరం సాయిబాబాకు పల్లకి సేవ, ఊరేగింపు పూజలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనున్న బ్రహ్మోత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని సాయిబాబా సేవలో పాల్గొనాలని ట్రస్ట్ కోరుతోంది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పి సురేందర్ గౌడ్, బి పరమేష్ కుమార్, పి వేణుగోపాల్, జనరల్ సెక్రటరీ పి రామారావు, ట్రెజరర్ ఎం మాణిక్ ప్రభు, జాయింట్ సెక్రెటరీ లు ఎం రత్న వేలు, టి భాస్కర్ రెడ్డి, మెంబర్స్ కె వి ఎస్ ఎల్ ఎన్ గుప్తా, కె ఎస్ ఎన్ మూర్తి, జి అనూప్ కుమార్, కే శ్రీనివాస్, డి రఘు నందన్, టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భగ్గుమన్న గ్రూపు తగాదాలు

చేవెళ్ల పార్లమెంటు స్థానం దక్కేనా ..?

శంకర్పల్లి కాంగ్రెస్ పార్టీలో భగ్గుమన్న గ్రూపు తగాదాలు

ఫామ్ హౌస్ సంప్రదాయానికి తెరలేపిన వలస పక్షులు

అసలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు సమాచారం లేకుండానే చేరికలు

కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామన్న నాయకులే నేడు పార్టీలో చేరి కొనసాగిస్తున్న హవా

టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్లో చేరిన వారంతా ఒంటెత్తు పోకడల వ్యవహారం

చేవెళ్ల ఏప్రిల్ 27 (ప్రజా దర్బార్)

కాంగ్రెస్ పార్టీలో గ్రూపు తగాదాలు బగ్గుమన్నాయి. టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారంతా ఒంటెద్దు పోకడల వ్యవహారంపై అసలు కాంగ్రెస్ నాయకులు అంతా బగ్గుమంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ని నాయకులను నామరూపాలు లేకుండా చేస్తామన్న వారంతా రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోగానే ఒక్కొక్కరుగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న విషయం తెలిసిందే. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా టికెట్ ఖరారు చేసిన విషయం తెలిసిందే. తదనంతరం జరిగిన పరిణామాల వల్ల ఆయన టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ఒక్కొక్కరుగా టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు ప్రారంభమయ్యాయి. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ మంచి కాంగ్రెస్ పార్టీలోకి మారే ద్వితీయ శ్రేణి పార్టీ నాయకులను చేర్చుకోవడానికి కొంతమే ర అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. కాగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ చేవెళ్ల అసెంబ్లీ స్థానం మాత్రం కాంగ్రెస్ పార్టీ కోల్పోవాల్సి వచ్చింది. టిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ స్థానాన్ని తిరిగి దక్కించుకున్నప్పటికీ ఎమ్మెల్యే వ్యవహార శైలి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలోకి చేరెందుకు ఒక్కొక్కరుగా వారి వారికున్న పరిచయాల ప్రకారంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరడం మొదలుపెట్టారు. అప్పట్లో టిఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున హవా కొనసాగించిన నాయకులు అధికారం కోల్పోగానే కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరగా మరి కొంతమంది బిజెపి పార్టీలో చేరిన విషయం తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ నాయకుడైనప్పటికీ అప్పట్లో హవా కొనసాగించిన టిఆర్ఎస్ పార్టీ నాయకులంతా రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేవెళ్ల శంకరపల్లి మొయినాబాద్ షాబాద్ మండలాల పరిధిలోని పలువురు నాయకులంతా కాంగ్రెస్ పార్టీలోకి చేరడం విమర్శలకు తావిస్తోంది. ఎన్నికలకు ముందు గడ్డు పరిస్థితిని ఎదుర్కొన్న సమయంలో పార్టీని కాపాడుకొని చేవెళ్ల ఎమ్మెల్యే స్థానాన్ని గెలిపించడానికి ఎంతో కష్టపడ్డప్పటికీ ఎమ్మెల్యే స్థానాన్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. దీనికి తోడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేస్తూ నామరూపాలు లేకుండా చేస్తామన్న నాయకులంతా ఒక్కొక్కరుగా కనీస సమాచారం కూడా లేకుండా కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడం పట్ల పాత కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఎమ్మెల్యే స్థానాన్ని కోల్పోయినప్పటికీ పార్లమెంటు స్థానాన్ని అయినా కైవసం చేసుకోవాలని తాము కష్టపడుతుంటే ఏకంగా పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థి రంజిత్ రెడ్డి ఏకపక్షంగా ఎలాంటి సమాచారం లేకుండా పార్టీ కార్యాలయంలో కాకుండా ఫామ్ హౌస్ లో కొంతమందిని చేర్చుకోవడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పొద్దుటూరు పరవేద, మహాలింగాపురం గ్రామానికి చెందిన వారిని చేర్చుకున్నప్పుడు అదే గ్రామానికి చెందిన తాము పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్నప్పటికీ తమకు కూడా సమాచారం ఇవ్వకపోవడం ఏంటని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి అతని అనుచరులు ఏకపక్షంగా తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పార్టీలో చేర్చుకోవడం పట్ల ఒక వర్గం గుర్రుగా ఉండి ఏకంగా పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించి తమ అక్కసును వెళ్లగక్కారు. కనీసం చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జికి కూడా సమాచారం లేకుండా పార్టీలోకి కొంతమందిని చేర్చుకోవడం పట్ల వారు అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది.

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ స్థానాన్ని కోల్పోగా ప్రస్తుతం రాబోయే పార్లమెంట్ స్థానాన్ని దక్కించుకోవడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతో కష్టపడి ఇంటింటికి తిరిగి ఆరు గ్యారెంటీ కరపత్రాల కరపత్రాలను పంచుతూ ఈసారైనా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది పార్లమెంటు స్థానాన్ని గెలిపిస్తే ఎంతో అభివృద్ధి జరుగుతుంది అనే విషయాలు తామంతా చెబుతుంటే కొంతమంది టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్లో చేరిన వారంతా వారు ఏకపక్షంగా ఒంటెద్దు పోకడలతో పార్టీని బ్రష్టు పట్టించడానికి ప్రయత్నాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సిందే...

తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం ఏర్పడిందే బిఆర్ఎస్

మళ్ళీ అధికారంలోకి వస్తాం ..

వచ్చే పార్లమెంట్ ఎన్నికలో "కాసాని"ని గెలిపించుకుందాం..

వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్27(ప్రజాదర్బార్)

తెలంగాణ సాధనే లక్ష్యంగా ఏర్పడి, తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చిన ఘనత భారత రాష్ట్ర సమితి పార్టీకి,ఆ పార్టీ అధినేత కేసీఆర్ కు దక్కుతుందని బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు.శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు.పార్టీ ఆవిర్భావ కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలకు,నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...టిఆర్ఎస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర స్థాపనే ఏకైక లక్ష్యంగా ఏర్పడిందని,2001 ఏప్రిల్ 27న కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్) అప్పటి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి పదవికి, శాసనసభా సభ్యత్వానికి, తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి కొందరు నాయకులతో కలిసి తెరాసను ఏర్పాటు చేశాడని చెప్పారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు కేసీఆర్ తన ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ తీసుకువచ్చిన బాపు కేసీఆర్ అన్నారు.తెలంగాణ అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ తో సాధ్యం కాదని, ప్రజలను కాంగ్రెస్ పార్టీ తప్పుదారి పట్టించి అధికారంలోకి వచ్చిందని, ఇదే తప్పు పార్లమెంట్ ఎన్నికలో ప్రజలు చేయొద్దని, బిఆరెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించుకోవాలని కోరారు.బీఆర్ఎస్ జెండా కార్యకర్తలకు,ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వికారాబాద్ మండల అధ్యక్షుడు కమాల్ రెడ్డి, మర్పల్లి అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆయా మండల అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరిక బలరాం నాయక్ గెలుపును ఆకాంక్షిస్తూ విస్తృత ప్రచారం..

భద్రాచల నియోజకవర్గం అభివృద్ధి పోరిక బలరాం నాయక్ తోనే సాధ్యం.

మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి.

భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 27 ప్రజాదర్బార్

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మహ బూబా బాద్ నుండి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్య ర్థిగా పోటీ చేస్తున్న పోరిక బలరాం నాయక్ గెలుపును ఆకాంక్షిస్తూ మాజీ గ్రంథాలయ చైర్మ న్ భోగాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భద్రాచ లంలో శనివారం విస్తృత ప్రచారం చేపట్టా రు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి బాటలో నడుస్తుందని ప్రజలకు వివరిస్తూ మాజీ గ్రంథా లను చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి నాయ కత్వం లో భద్రాచల పట్టణంలోని ఇందిర మార్కెట్ లో వీధుల వెంట తిరుగుతూ వివిధ రకాల వ్యాపా రస్తులను చిరు వ్యాపారు లను కలిసి ఓటు విని యోగం పై అవగాహన కల్పిస్తూ ఉమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ముఖ్యంగా భద్రాచల నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.భద్రాచల రామాల య అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమ వుతుం దన్నారు.ఐదు మండలాలను తిరిగి భద్రా చలం లో కలిపి భద్రాచల అభివృద్ధి చెందుతున్నారు.కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరుక బలరాం నాయక్ గెలుపొందితే భద్రాచలం అభివృద్ధి చెందు తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పోరి బల రాం నాయకును గెలిపించాలని ప్రజలకు వివ రిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలోఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము, అన్నేం రామిరెడ్డి, మహిళా కాంగ్రె స్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, తుమ్మల రాణి,కట్ట కళ్యాణి, పద్మప్రియ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతంతో ఆవుల మృతి

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమంటూ రైతులు

వైరా/కారేపల్లి ప్రజాదర్బార్ ఏప్రిల్ 27

విద్యుదాఘాతంతో మూడు గేదెలు మరణించిన ఘటన కారేపల్లి మండలం సూర్య తండా గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్య తండా గ్రామ శివారులో మేత మేస్తుండగా ఇటీవల ఉరుములు, మెరుపులతో వచ్చిన గాలివానకు విద్యుత్ వైర్లు తెగి కిందపడి ఉన్నాయి. సంబంధిత అధికారులు విద్యుత్ తీగలను గమనించకుండా విద్యుత్ వదలేయడంతో సూర్య తండా గ్రామానికి చెందిన బానోత్ రాంచంద్ కు చెందిన ఒక ఆవు, బానోతు మోతిలాల్ కు చెందిన ఒక ఆవు, బాదావత హనుమ కు చెందిన ఒక ఆవు, విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందినట్లుగా బాధితులు తెలిపారు. చనిపోయిన గేదెల విలువ సుమారు రూ.2 లక్షల వరకు ఉంటుందని, తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

బాధిత కుటుంబానికి 5 వేల ఆర్థిక సాయం అందజేత

సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

వెల్దండ: ఏప్రిల్ 27 (ప్రజాదర్బార్)

వెల్దండ కేంద్రానికి చెందిన గంగపోగు రామకృష్ణ శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్ట వెంక టయ్య గౌడ్ 5 వేల రూపా యలను అంద జేశారు.ఈ కార్యక్రమంలో గుద్దటి కిష్టాలు కొయ్యల పుల్లయ్య,దాసరి మహేష్ పుట్ట యాదయ్య,గోపాల్, కొండగారి శ్రీను,, బాదేపల్లి రామకృష్ణ గోరేటి భరత్ చంద్రశేఖర్, మట్ట శివ,,,జంగిలి ఆనంద్ మట్ట భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి అభ్యర్థి

దేశంలో మోడీ గాలి వీస్తుంది

ప్రధానిగా మోడీ హ్యాట్రిక్ కాయం భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

ప్రజాదర్బార్, యాచారం, ఏప్రిల్ 27:

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా యాచారం మండలంలో బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ముమ్మరంగా ప్రచారం చేశారు. శుక్రవారం రోజు యాచారం మండల పరిధిలోని మొండిగౌరెల్లి, నల్లవెల్లి, మాల్, మేడిపల్లి, నందివనపర్తి, చౌదర్ పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం యాచారం మండల కేంద్రంలో నిర్వహించిన భారీ ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో పాల్గొని ఓటర్లను ఉద్దేశించి భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో మోడీ, భువనగిరిలో బూర అనే నినాదంతో ప్రతి ఒక్కరూ నా యొక్క గెలుపుకి కృషి చేయాలని కోరారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డుగోలు హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటిన ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. కావున దయచేసి ఒక మధ్యతరగతి గౌడ కుటుంబంలో పుట్టిన బీసీ బిడ్డనైన తనని ఒక డాక్టర్ గా డాక్టర్ల జేఏసీ పెట్టి తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ కోసం కొట్లాడిన తనని గెలిపించాలని కోరారు. ప్రతీ ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించి భువనగిరి కిల్లా పై కాషాయ జెండా ఎగరవేయాలని ఆయన కోరారు. అనంతరం పార్టీ అభ్యర్థికి యాచారం మండల పార్టీ యువకులు భారీ గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మాజీ దళిత అధ్యక్షుడు కొప్పు భాష, పార్టీ సీనియర్ నాయకులు మరిపల్లి అంజయ్య యాదవ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ర శ్రీను ముదిరాజ్

వెల్దండ, ఏప్రిల్ 27 (ప్రజాదర్బార్) :

వెల్దండ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో గంగపోగు రామ కృష్ణ అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న వెల్దండ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బస్నమొని శ్రీనివాస్ మృతి ని కుటుంబాన్ని పరామర్శించి 3 వేల రూపా యల ఆర్థిక సహాయం అందజేసారు.ఈ కార్యక్రమంలో మట్ట నాగేష్ గౌడ్, గుద్దుట్టి నారాయణ,మాసుల బాల రాజు ముదిరాజ్, రమేష్ మరే పల్లి శ్రీను,బద్రి లింగం,దాసరి రాము, బి శ్రీశైలం ముదిరాజ్, బి శివ ముదిరాజ్,బి సురేష్ ముదిరాజ్,గంగ పోగుసాయిబాబు, మల్లేష్ ముదిరాజ్,బడక రామకృష్ణ,తాంద్ర చరణ్ అన్నేపు ప్రశాంత్, అర్జున్ మట్ట, శ్రీకాంత్ ఈదులపల్లి ఆనంద్,రామకృష్ణ గడుసు పెంటయ్య శ్రీకాంత్, గంగపోగు రవి, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

ప్రజా దర్బార్ / జవహర్ నగర్ :

మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని అందుకని ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన పెండ్లి మడుగు మాజీ సర్పంచ్ బుచ్చి రెడ్డి

వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్27(ప్రజాదర్బార్)

వికారాబాద్ మండలం పెండ్లి మడుగు గ్రామ మాజీ సర్పంచ్ బుచ్చి రెడ్డి బీఆర్ ఎస్ పార్టీని విడిచి బిజెపి పార్టీలో శనివారం చేరారు. ఆయన 50 మంది అనుచరులతో కలిసి బీజేపీ వికారాబాద్ అసెంబ్లీ కో ఆర్డినేటర్ వడ్ల నందు సమక్షంలో ,బీజేపీ వికారాబాద్ ఎన్నికల ఇంఛార్జి విశ్వజిత్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బుచ్చి రెడ్డి మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ వల్లే దేశం అభివృద్ధి సాధ్యం అవుతుందని గ్రహించి బీజేపీ పార్టీలో చేరడం జరిగిందన్నారు.కొండ విశ్వేశ్వరరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని,పెండ్లి మడుగు గ్రామం నుంచి మెజార్టీ ఇస్తామని హామీ ఇచ్చారు.

దేశానికి యువత వెన్నెముక లాంటిది

• ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్, ప్రజా దర్బార్, ఏప్రిల్ 27 :

యువత దేశానికి వెన్నెముక లాంటిది అని అన్నారు ఎమ్మెల్యే పాయల్ శంకర్ . ఆదిలాబాద్ పట్టణంలోని ఓ కాన్ఫరెన్స్ హాల్ లో బీజెవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సమ్మేళనం లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికంగా యువకులు ఉన్న దేశం భారత దేశం అని అన్నారు, యువత గెలుపోటములను శాశించే స్థాయికి ఎదిగింది అన్నారు. అలాగే కేవలం భారతీయ జనతా పార్టీలోనే యువతరం అత్యధికంగా ఉంది అని ఆయన అన్నారు. నేడు ప్రపంచ దేశాలకు మార్గ దర్శనం చేసే స్థాయికి భారత దేశాన్ని తీసుకెళ్లారు నరేంద్రమోడీ, ఆయన ఎక్కడికి వెళ్లినా ఆ దేశ ప్రధాని, రాష్ట్రపతి ఆయనకు రెండు చేతులు జోడించి నమస్కరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు %ఔఅఖఖ% నాయకులు రాష్ట్ర నాయకులు సురేష్ గౌడ్, పతంగే బ్రహ్మానంద్ .నగేష్. మయూర్ చంద్ర. పాయల్ శరత్ వెంకటేష్ సూచిత్.అశోక్ ముస్తాపూర్, రఘుపతి,కృష్ణ యాదవ హేతేంద్రనాథ్ యాదవ సాయి నిఖిల్. రాకేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు వినియోగించుకోవాలి

• జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి • ఓటు హక్కు వినియోగించుకొని యువతకు ప్రేరణగా నిలవాలి

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్,ఏప్రిల్ 27(ప్రజాదర్బార్)

దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కును తప్పక వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం లో పార్లమెంట్ లోక్ సభ ఎన్నికలు 2024 స్వీప్ కార్యక్రమములో భాగంగా దివ్యాంగులు, వయోవృద్ధులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం అనునది ఓటు హక్కు ద్వారా మాత్రమే సాధ్యమని, ఓటు హక్కు మన ప్రాథమిక బాధ్యత మరియు విధి అని రానున్న ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి అంటే ఓటు వేయడం అత్యంత ముఖ్యమని, ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడే ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం అంటారని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో మన దేశం ఒకటని, ఓటును వినియోగించుకోవడం ద్వారానే ప్రజా ప్రభుత్వంలో ప్రజలు భాగస్వాములు అవుతారని, 100% పోలింగ్ జరిగినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యంగా పేర్కొనడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా పిడబ్ల్యుడి ఓటర్లు మహిళల కు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధులు, 85 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులు, పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లలేని దివ్యాంగుల కోసం ఎన్నికల కమిషన్ ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే వీలు హోం ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించిందని తెలిపారు. జిల్లాలో 12 డి ద్వారా దరఖాస్తు చేసు కున్న ఓటరు తప్పక ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకుని తద్వారా మిగతా ఓటర్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించాలని సూచించారు.ప్రతి పోలింగ్ సెంటర్ వద్ద వయోవృద్ధులు, వికలాంగుల కోసం తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డ బ్లూ డి ఎస్ నోడల్ అధికారిని, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణ లత లెనినా, స్వీప్ నోడల్ అధికారి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, సిడి పి ఓ మల్లీశ్వరి, స్వాతి, సీనియర్ సిటిజన్స్, దివ్యా%ళి%గులు, తదితరులు పాల్గొన్నారు.

సమృద్ధిగా త్రాగునీటి సరఫరాకు పటిష్ట చర్యలు

◆ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా
◆ రుద్రవరం ఇంటెక్ వెల్, అగ్రహారం నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన ముఖ్య కార్యదర్శి

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 27, ప్రజాదర్బార్ ప్రతినిధి:

ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందు లేకుండా సమృద్ధిగా సరఫరా చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మిషన్ భగీరథ శాఖల ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రవరం ఇంటెక్ వెల్, అగ్రహారం నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, మిషన్ భగీరథ ఈఎన్సి కృపాకర్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మధ్య మానేరు జలాశయం (శ్రీ రాజ రాజేశ్వర జలాశయం) లో నీటి నిలువ పూర్తి స్థాయి సామర్థ్యం 27.50 టీఎంసీ గాను ప్రస్తుతం 5.90 టీఎంసీ కి తగ్గడం వలన ఈ వేసవి లో మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి అవసరాలు, ప్రస్తుతం జలాశయంలో అందుబాటులో ఉన్న నీతి లభ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ అధికారులు ప్రస్థుతం ఈ వేసవి కాలం మిషన్ భగీరథకు మూడు నేలల కాలానికి 0.36 టీఎంసీల నీరు అవసరం ఉంటుందని, ప్రస్తుతం జలాశయంలో త్రాగు నీటి కోసం మొతం 4 టిఎంసీల వరకు లభ్యత ఉందని తెలిపారు. ప్రతి గ్రామమునకు అవసరమైన మేరా సమృద్ధిగా త్రాగునీటి సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులను పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశించారు. అలాగే అగ్రహారం లోని నీటి శుద్ధి కేంద్రమును సందర్శించారు.

అనంతరం వేములవాడలోని రాజన్న ఆలయాన్ని సందర్శించిన రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణ అభివృద్ధి, మిషన్ భగీరథ శాఖ ముఖ్య కార్యదర్శి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అదనపు కలెక్టర్ గౌతమిలతో కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనము చేశారు. ఆలయ పర్యవేక్షకులు శేష వస్త్రము, లడ్డు ప్రసాదం అందజేశారు.

ఈ పర్యటనలో పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి వెంట అదనపు కలెక్టర్ గౌతమి పూజారి, మిషన్ భగీరథ, సిఇ అమరేంద్ర, ఎస్ ఈ రవీందర్, ఈఈలు విజయ్ కుమార్, జానకి , ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీరాములు, స్థానిక తహసిల్దార్ మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో శాంతి భద్రతలను కాపాడుకోవాలంటే బీజేపీని గెలిపించాలి

జైపూర్, ఏప్రిల్ 27, (ప్రజా దర్బార్)

జైపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం బిజెపి నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. జై శ్రీ రామ్ అంటూ నినాదాలు చేస్తూ బిజెపి పార్టీని గెలిపించాలని మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘునందన్ రామగిరి శ్రీపతి మాట్లాడుతూ బిజెపి పార్టీ నుండి ఎంపీ అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు,బిజెపి పార్టీకి దళితులందరూ కలిసి మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రధాని నరేంద్ర మోడీ అనేక పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలిచి,దేశంలో టెర్రరిజాన్ని పూర్తిస్థాయి లో రూపుమాపే విధానాన్ని అమలు పరచాలని తెలియజేశారు. దేశంలో శాంతిభద్రతలు కాపాడుకోవాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి పెద్ద పెళ్లి బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కాకా వెంకటస్వామి కుటుంబంలో వివేక్ వినోద్ ఇతర పార్టీలలో ఉండి కాంగ్రెస్ పార్టీలోకి చేరి గెలుపొందిందే కాకుండా తన కుమారుని ఎంపీగా గెలిపించాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజలందరూ గమనించి ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. ఈ సందర్భంగా నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు పొట్టాల నాగరాజ్ బిజెపి పార్టీకి మద్దతు తెలుపుతూ నేతకాని సంఘ నాయకులు బిజెపి పార్టీ గెలవడానికి తమ వంతు సహాయంగా కృషి చేస్తానని నేతకాని కులస్తులు అందరూ కలిసి ఎంపీ అభ్యర్థిని గోమాసను గెలిపించుకుంటామని తెలియజేశారు. మండలంలోని నర్వ గ్రామానికి చెందిన దూట రాజకుమార్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 30న దుబ్బపల్లి ఫంక్షన్ హాల్ లో అధిక సంఖ్యలో బిజెపి పార్టీలో చేరికలు ఉంటాయని తెలియజేస్తూ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భేద దుర్గాప్రసాద్, బీజేవైఎం మండల అధ్యక్షులు పల్లికొండ వెంకటేష్, జనరల్ సెక్రెటరీ కెమెరా సాయికుమార్ పంచక మధు, సీనియర్ నాయకులు రఘునందన్,దుర్గం విజయ్, నర్వ మాజీ సర్పంచ్ దూట రాజ్ కుమార్, రామగిరి శ్రీపతి, నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు పొట్టాల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన గండ్ర జ్యోతి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా 27 ఏప్రిల్ (ప్రజా దర్బార్)

ఇటీవల గణపురం మండలం, నగరంపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో మరణించిన కీ శే బాషబోయిన రాహుల్ ఇంటికి వెళ్ళి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియచేసి. అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చిన వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్, భూపాలపల్లి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి.అదే విధముగా కుందూర్ పల్లి గ్రామ వాస్తవ్యులు, సీనియర్ నాయకులు అలగం మధుకర్ పితృవర్యులు కీ.శే ఐలయ్య మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించారు.

తండ్రి కోసం తనయుడు ప్రచారం

• గ్రామగ్రామాన కొండ విశ్వేశ్వరరెడ్డికి ప్రజల సంపూర్ణ మద్దతు • బీజేపీ అభ్యర్థి తనయుడు విశ్వజిత్ రెడ్డి

వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్27(ప్రజాదర్బార్)

బీజేపీ దేశంలో మళ్ళీ అధికారం చేపడుతుందని,చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో బీజేపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి రెడ్డి తనయుడు విశ్వజిత్ రెడ్డి అన్నారు.శనివారం వికారాబాద్ మండలంలోని సిద్ధులూర్, కోటాలగూడ, పిరంపల్లి, పాతుర్, కామారెడ్డి, గొట్టిముక్కల, ధ్యాచారం గ్రామాలలో బీజేపీ ప్రచారాన్ని బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు విశ్వజిత్ రెడ్డి, బీజేపీ వికారాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్ల నందు ఆధ్వర్యంలో గ్రామగ్రామాన ప్రచారం నిర్వహించారు.పెండ్లి మడుగు గ్రామ మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి, ఆయన అనుచర గణం 50 మంది బీజేపీ పార్టీలో చేరారు. దారుర్, కోట్ పల్లి, బంటారం, మర్పల్లి మండలాల నుంచి నాయకులు బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి తనయుడు విశ్వజిత్ రెడ్డి ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ... కేంద్రంలో నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలు,దేశంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు బీజేపీకి ఓట్లు వేయాలని ప్రజలను కోరారు.ఎన్నో ఏండ్లుగా కూరుకుపోయిన సమస్యలు బీజేపీ నరేంద్ర మోడీ వల్లే సాధ్యం అయ్యిందని, హిందువుల కల రామ మందిర నిర్మాణం పూర్తి చేశారని గుర్తు చేశారు. ముస్లింలు సైతం బిజెపికి ఆకర్షితులు అవుతున్నారని ముస్లింల కోసం కూడా త్రిబుల్ తలక్ ను నిషేదించి వారికి న్యాయం చేసిందన్నారు.గతంలో ఎంపీ గా కొండ విశ్వేశ్వర రెడ్డి ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి మాత్రమే గ్రామాలలో కన్పిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి అయోమయంలో పడ్డారని,రంజిత్ రెడ్డికి ప్రజల నుంచి వ్యతిరేక పవనాలు విస్తున్నాయని వివరించారు. మళ్ళీ వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి,ఇంచార్జి సత్యనారాయణ రెడ్డి,నాయకులు చరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అభివృద్ధి సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం-బాల్క

• పట్టణంలో ఆవిర్భావ వేడుకలు • సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

రామకృష్ణాపూర్, 27 ఏప్రిల్ (ప్రజా దర్బార్):

లోక్‌సభ ఎన్నికల కోడ్ దృష్ట్యా బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలో ఎటువంటి ఆర్భాటాలు లేకుండా శనివారం జిల్లా పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో మనకు జరిగింది కేవలం వేగనిరోధకం మాత్రమేనని,కార్యకర్తలు ఏమాత్రం నిరాశ చెందకూడదని,కేసీఆర్ బలంగా ఉన్నారని తెలియాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో మంచి పలితాలు సాధించాలని సుమన్ అన్నారు.ఇప్పుడు పెద్దపల్లి పార్లమెంట్ లో ఒక వ్యాపారవేత్తకు సింగరేణి కార్మికునికి మధ్య జరుగుతున్న పోటీ అని ప్రజలకు గుర్తుచేశారు. బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి,సింగరేణి బిడ్డ కొప్పుల ఈశ్వర్ ను అధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని అన్నారు.సింగరేణి కార్మికుల పక్షాన కార్మికుల గొంతుగా కొప్పుల ఈశ్వర్ ఢిల్లీలో పోరాడుతారని తెలిపారు.ఎన్నికల్లో గెలిస్తే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని ఈశ్వర్ పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని రైతులకు రెండు లక్షల రుణమాఫీ,నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాల హామీలను పార్టీ తుంగలో తొక్కి పార్లమెంట్ ఎన్నికల్లో కొత్త హామీలతో ప్రజలను మభ్య పెడుతున్నారని బాల్క సుమన్ మండిపడ్డారు.అసెంబ్లీ ఎన్నికల్లో వివేక్ వెంకట స్వామి చెన్నూర్ నియోజకవర్గ నిరుద్యోగులకు ఇప్పిస్తానన్న 45 వేల ఉద్యోగాల ఉసేదని గుర్తు చేశారు.కేసీఆర్ కుటుంబ పాలన అని విమర్శించిన కాంగ్రెస్ పార్టీ కి పెద్దపల్లి పార్లమెంటులో వివేక్ వెంకటస్వామి కుటుంబ పాలన కనిపించడం లేదా అంటూ ఎద్దేవాచేశారు.రాజకీయాల్లో నిలకడ, నిబద్ధతలేని రాజకీయ నాయకులు వివేక్ కుటుంబ సభ్యులని చివరిదాక కాంగ్రెస్‌లో కొనసాగుతమని ప్రజలకు మాట ఇవ్వగలని సూచించారు.పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలో వివేక్ కుటుంబ గుత్తాధిపత్యమా, పార్టీలో దళిత నాయకులు లేరా అంటూ సుమన్ కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంజూరు చేయబడిన స్పెషల్ డెవలప్మెంట్ నిధుల జీవోలని ఆపి పనులు,రూ. 1658 కోట్లతో ఏర్పాటు చేయనున్న చెన్నూర్ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఎండగట్టారు.

గంజాయి తాగి జీవితాలను నాశనం చేసుకోవద్దు

• గంజాయి రహిత జిల్లాగా తీర్చి దిద్దాలి • జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్

ఆసిఫాబాద్, 27 ఏప్రిల్ ప్రజాదర్బార్ :

గంజాయికి అలవాటు పడి తమ జీవితాలను చేసుకోవద్దని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ అన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శనివారం రోజున ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన గంజాయి అక్రమ రవాణా పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో గంజాయి అమ్మిన, సేవించిన అట్టి కేసులలో నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గంజాయి పూర్తిగా నివారించడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికిగాను జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో అనుమానం వచ్చిన ప్రదేశాలలో ప్రత్యేక హోదా నిర్వహించడం జరిగిందని దీనికోసం వెహికల్ చెకింగ్ మరియు ట్రైన్ చెకింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే గంజాయి అలవాటు మంచిది కాదని గంజాయి అదొక వ్యసనం అని అన్నారు. అలాంటి చెడు అలవాట్లు పడితే మనిషి జీవచ్ఛవంలా ఉంటారని తమ ఆరోగ్యాలను నాశనం చేసుకోవద్దు అన్నారు. గంజాయి పండించిన సేవించిన నేరమని ఎవరైనా పండించిన, సేవించిన తమకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. కేసులు నమోదైనట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గంజాయి రహిత జిల్లా కోసం అధికారులు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సదయ్య, ఎస్బిసిఐ రాణా ప్రతాప్, ఆసిఫాబాద్ పట్టణ సిఐ సతీష్, ఎస్ఐ ప్రవీణ్, తదితులున్నారు.

ట్రాంజెండర్స్‌కి ఓటు హక్కు వినియోగంపైన అవగాహన

నిర్మల్,ఎప్రిల్ 27(ప్రజాదర్బార్) :

వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్లకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు కల్పించారు. మహిళ శిశు, వికలాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాంజెండర్స్ సంక్షేమ శాఖ మరియు ఎస్ వి ఈ ఈ పి నోడల్ ఆఫీసరు డి అర్ డి ఎ ఆధ్వర్యంలో స్థానిక డి డబ్లు ఓ ఆఫీస్‌లో ట్రాంజెండర్స్ కి ఓటు హక్కు మరియు ఓటు వినియోగం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డి అర్ డి ఓ విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి ఏ. నాగమణి మరియు ఇతర సిబ్బంది పాల్గొని ట్రాంజెండర్స్ వచ్చే పార్లమెంటరీ మరియు ఇతర ఎలక్షన్స్ లో తప్పక ఓటు హక్కును వినియోగించుకోవాలని, అందుకుగాను ఓటు హక్కు లేని వారు ఓటర్గా నమోదు చేసుకోవాలని మరియు ప్రతి ఒక్కరూ ఓటును బాధ్యతగా వినియోగించుకోవాలని తెలపడం జరిగింది. వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మనీషా ఆధ్వర్యం లో ట్రాన్స్ జెండర్స్ మరియు జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది ఈ కార్యక్రమము లో పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేయాలి

నిజాంసాగర్ (జుక్కల్)ఏప్రిల్ 27,ప్రజాదర్బార్:

పార్లమెంట్ ఎన్నికలు మే 13వ తేదీన జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ ను పకడ్బందీగా అమలు చేయాలని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం వ్యయం పరిశీలకులు మోతిలాల్ షేటే అధికారులను ఆదేశించారు. శనివారం నిజాంసాగర్ మండలంలోని బ్రహ్మ న్ పల్లి పోలీస్ చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధుల్లో అధికారులు నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తర్వాత నిజాంసాగర్ ప్రాజెక్టు గుల్ గస్తా గార్డెన్, ప్రాజెక్ట్ అతిథి గృహాన్ని పరిశీలించారు. ఆయన వెంట నిజాంసాగర్ తహసిల్దార్ బిక్షపతి,గిర్దావర్ అంజయ్య, ఎస్ఐ సుధాకర్ పోలీస్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాంకిడిలో ప్రత్యేక డ్రైవ్

ఆసిఫాబాద్, 27 ఏప్రిల్ ప్రజాదర్బార్:

వాంకిడి మండల కేంద్రంలో మత్తు పదార్థాలు విక్రయిస్తున్నారనే పక్కా సమాచారంతో శనివారం రోజున పలు హోటల్లు పాన్ షాపులు, టీ షాపులలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్, డీఎస్పీ సదయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాంకిడి బస్టాండ్ ప్రాంతాల్లోని పాన్ షాపు లో, హోటల్లో, బస్సులలో అనుమానం వచ్చిన ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు ఎం ఈ సందర్భంగా ఎవరైనా మత్తు పదార్థాలు సేవించిన విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ పేర్కొన్నారు ఈ తనిఖీలలో వాంకిడి ఎస్సై సాగర్ తో పాటు ఇతర సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

దండేపల్లి, ఏప్రిల్ 27(ప్రజా దర్బార్) :

దండేపల్లి మండలం ద్వారక గ్రామానికి చెందిన లక్సెట్టిపేట మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పడిగెల శంకర్ రావు మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయనకు ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, స్థానిక నాయకులు రాహుల్,శంకర్ పాల్గొన్నారు.

ఆర్.ఎన్. స్పోర్ట్స్‌లో ఆఫర్స్‌తో అత్యాధునిక జిమ్ పరికరాలు

నిజామాబాద్ ఏప్రిల్ 27 ప్రజా దర్బార్ ప్రతినిధి :

నగరంలోని ఆర్య నగర్లో గల ఆర్. ఎన్ స్పోర్ట్స్ షాప్ లో అత్యాధునిక పరికరాలు, ఫ్రీ ఇన్స్టలేషన్ తో లభిస్తున్నాయనీ, ఓపెన్ గ్రౌండ్ కు వెళ్లకుండానే ఇంట్లోనే కసరత్తులు చేయవచ్చని యజమాని అజయ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోజు అరగంటైనా ఆరోగ్యానికి సమయం.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా 27 ఏప్రిల్ (ప్రజాదర్బార్) :

భూపాల్ పల్లి నియోజకవర్గం రేగొండ మండలం చెన్నాపూర్ భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని పరిశీలించిన అనంతరం మృతదేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం పరకాల ఆస్పత్రికి తరలించారు. ఎవరైనా మృతుని సంబంధి త పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని ఎస్సై రవికుమార్ కోరారు.

కల్వకుర్తిలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్

వెల్దండ, ఏప్రిల్ 26 (ప్రజాదర్బార్) :
వెల్దండ కల్వకుర్తి మండలలకు సంబంధించిన కాంగ్రెస్ కార్య కర్తల సమావేశం శనివారం కల్వకుర్తిలోని కెసిఆర్ ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ తెలిపారు.మధ్యాహ్నం 1 గంటలకు సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.ఈ సమావేశానికి మంత్రి జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి వంశీ కృష్ణ హాజరవుతారని తెలిపారు.

సింగరేణి ఉద్యోగి ఆత్మహత్య

మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్27(ప్రజాదర్బార్) :
మందమర్రి ప్రాణహిత కాలనీ శీర్కేలో మెడ మహేష్ (55) తండ్రి పోశయ్య సింగరేణి ఉద్యోగి మద్యానికి బానిసై 3 నెలల నుండి ఉద్యోగం చేయక ఆర్థికంగా ఇబ్బందులూ ఏర్పడడంతో రోజున సాయంత్రం 6:30 సమయంలో ఇంట్లో భార్య తో కూర బాగాలేదని గొడవ పడి అతని భార్యను కొడుతుండగా కొడుకు మేడ శ్రావణ్ మధ్యలో వచ్చి అతని అమ్మను ఎందుకు కొడుతున్నావు అని వాళ్ళ అమ్మను బైటకు తీసుకొని పోయాడు. మృతుడు మేడ మహేష్ జీవితం మీద విరక్తి చెంది అతని ఇంట్లో బెడ్ రూంలో ఫ్యాన్ కి ఉరివేసుకుని చనిపోయినాడు అని మృతుని భార్య మేడ పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు.

బహిరంగ సభకు ఏర్పాట్లు తనిఖీ

వరంగల్, ఏప్రిల్ 27 (ప్రజాదర్బార్):
భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మరియు వరంగల్ జడ్పీ చెర్ పెర్సనల్ %ఇ ఔష్ఠఐ% పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి ఆదేశాల మేరకు. తేదీ :- 28-04-2024 శనివారం రేగొండ మండలం పొనగండ్ల, కాకర్లపల్లి, లింగాల నాయకులతో గ్రామలలో పర్యటించి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భారీ బహిరంగ సభకు రేపు కేసీఆర్ హన్మకొండ సభకు విచేయుచున్నారు కావున నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు పాల్గొని కెసిఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయగలరని రేగొండ మండలంలోని నాయకులకు పిలుపునిచ్చిన %ఔష్ఠఐ% పార్టీ మండల అధ్యక్షులు అంకం రాజేందర్... ఈ కార్యక్రమంలో %ఆఱ్ఱుఐ% వైస్ చెర్మన్ సామల పాపిరెడ్డి,కాకర్లపల్లి మాజీ సర్పంచ్ కూసుంబ రంజిత్ మండల ప్రధాన కార్యదర్శి గంపల లింగన్న, %ఙ్ఫొ% సెల్ అధ్యక్షులు బండి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ మామిడిశెట్టి విజయ మహేందర్,చెలికల పాణి, బుచ్చన్న ఉప సర్పంచ్ కొమురయ్య,ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

అల్వాల్, ఏప్రిల్ 27 (ప్రజాదర్బార్):
భారత రాష్ట్ర సమితి 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం అల్వాల్ సర్కిల్ లో స్థానిక టిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ఆచార్య జయశంకర్ విగ్రహానికి, తెలంగాణ తల్లి విగ్రహంకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమానికి హాజరైన మల్కాజి నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి రాజశేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డోలీ రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, ఢిల్లీ పరమేష్, మల్లేష్ గౌడ్, చంద్రశేఖర్, శోభన్ బాబు, శ్రీనివాస్, లక్ష్మణ్ యాదవ్, లోకేష్, రాజేందర్, యాదగిరి గౌడ్, సతీష్, జామ, వీణ, నందిని, సరిత, సులోచన, కృష్ణవేణి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పాలనాధికారి రాజర్షి షా సమక్షంలో సమీక్షా సమావేశం

అదిలాబాద్, ప్రజాదర్బార్, ఏప్రిల్ 27:
ఆదిలాబాద్ జిల్లా అసెంబ్లీ నియోజకవర్గం ఆసిఫాబాద్-005, పోలింగ్ స్టేషన్స్ 60, అవసరమైన పార్టీలు 72, మాడల్ మహిళా పార్టీలు 0, మాడల్ యూత్ పార్టీలు 0, మాడల్ పార్టీలు 0, అసెంబ్లీ నియోజకవర్గం ఖానాపూర్ (%ఐఱ%)-006, పోలింగ్ స్టేషన్స్ 125, అవసరమైన పార్టీలు 150 , మాడల్ మహిళా పార్టీలు 0, మాడల్ యూత్ పార్టీలు 0, మాడల్ %ఆఇఈ% పార్టీలు 0, అసెంబ్లీ నియోజకవర్గం అదిలాబాద్ %--% 007, పోలింగ్ స్టేషన్స్ 292, అవసరమైన పార్టీలు 350, మాడల్ మహిళా పార్టీలు 5, మాడల్ యూత్ పార్టీలు 1, మాడల్ %ఆఇఈ% పార్టీలు 1, అసెంబ్లీ నియోజకవర్గం బోథ్ (%ఐఱ%)-008, పోలింగ్ స్టేషన్స్ 306, అవసరమైన పార్టీలు 367, మాడల్ మహిళా పార్టీలు 5, మాడల్ యూత్ పార్టీలు 1, మాడల్ %ఆఇఈ% పార్టీలు 1.

నిర్మల్ జిల్లా :
అసెంబ్లీ నియోజకవర్గం ఖానాపూర్ (%ఐఱ%)-006, పోలింగ్ స్టేషన్స్ 129, ఏర్పడిన పార్టీలు 154 అసెంబ్లీ నియోజకవర్గం నిర్మల్ -009, పోలింగ్ స్టేషన్స్ 306, ఏర్పడిన పార్టీలు 367 అసెంబ్లీ నియోజకవర్గం ముధోల్-010, పోలింగ్ స్టేషన్స్ 311, ఏర్పడిన పార్టీలు 373.

కుమరంభీం (ఆసిఫాబాద్) జిల్లా : అసెంబ్లీ నియోజకవర్గం సిర్పూర్ -001 , పోలింగ్ స్టేషన్స్ 313 , ఏర్పడిన పార్టీలు 375

అసెంబ్లీ నియోజకవర్గం ఆసిఫాబాద్(%ఐఱ%) -005 , పోలింగ్ స్టేషన్స్ 296, ఏర్పడిన పార్టీలు 355. ఇందులో ఐటిడిఏ పిఓ ఖుష్బూ %జుష్ఠం% ఖుష్బూ గుప్తా, అదిలాబాద్, నిర్మల్, కొమురం భీమ్ ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, కిశోర్ కుమార్, వేణు, జిల్లా విద్యాశాఖ అధికారులు, %జూఈఖ%లు, తదితరులు ఉన్నారు.

పార్లమెంటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

ఎన్నికల పరిశీలకులు రాజేంద్ర విజయ్

నిర్మల్,ఎప్రిల్ 27(ప్రజాదర్బార్,ప్రతినిధి) :
పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీస్ సంగ్వాన్, ఎస్పీ జానకి షర్మిల పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. నిర్మల్ పట్టణంలోని ఎన్టిఆర్ స్టేడియంలోని ఈవీఎం స్ట్రాంగ్ రూంను పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

ఈవీఎం స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమయ పాలన పాటిస్తూ షిఫ్టుల వారిగా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మొత్తం ఓటర్లు, పోలింగ్ కేంద్రాల కు సంబంధించిన వివరాలు, ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం గాజులపేట్ పంచశీల్ కళాశాల లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ కేంద్రంలో గల ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యాలను ఆయన పరిశీలించారు. వికలాంగ ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా ర్యాంప్ సౌకర్యం ఉండాలని సూచించారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిళ, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం భైంసా పట్టణంలోని శివమందిర్‌లో గల పోలింగ్ కేంద్రం 151 ను పరిశీలించి అధికారులకు సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్ పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం భైంసా ఏఎస్పీ కార్యాలయంలో పోలీస్ అబ్జర్వర్ రాజేష్ కుమార్ సక్సేనా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, ఎస్పీ, ఎఎస్పీ లతో కలిసి సాధారణ పరిశీలకులు రెవెన్యూ, పోలీస్ అధికారు లతో సమీక్షించారు. జిల్లాలో ఎలాంటి ఘటనలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు పోలీసు బలగాలను వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం ముధోల్ లో గల ఈవీఎం స్ట్రాంగ్ రూం ను అధికారులతో కలిసి సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్ పరిశీలించారు. రిజిస్టర్ లో ఆయన సంతకం చేసారు. ఈవిఎం స్ట్రాంగ్ రూం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు, విధులు వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్ ప్రవీణ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు-ఎస్పి కిరణ్ ఖరే

పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా 27 ఏప్రిల్ (ప్రజా దర్బార్) :
ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి, భాదితులకు న్యాయం చేకూర్చాలని జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా పోలిసు కార్యాలయంలో జిల్లా పరిధిలోని డీఎస్పీలు, సిఐ లు, %ఐ%లతో ఎస్పి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంత గ్రామాల్లోని ప్రజలు నిర్భయంగా ఓటు వేసే వాతావరణం కల్పించాలని, ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని పేర్కొన్నారు. అలాగే లాంగ్ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని ఎస్పి తెలిపారు.

ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి, భాదితులకు న్యాయం చేకూర్చాలని, గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆయా వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రౌడీషీటర్లు మరియు పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రజా జీవనానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం, వర్టికల్, సైబర్ క్రైమ్ డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి నారాయణ నాయక్, సుభాష్ బాబు, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల పక్షాన నిలబడి పోరాడతాం

బి.ఆర్. ఎస్.జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్, ప్రజా దర్బార్, ఏప్రిల్ 27 : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల పక్షాన నిలబడి పోరాడతామని ఆదిలాబాద్ బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి జోగురామన్న స్పష్టం చేశారు. తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కెసిఆర్ తెలంగాణ సాధన కోసం అవిశ్రాంత కృషి చేశారని పేర్కొన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి నినాదాలతో హోరెత్తించారు. అంతకుముందు డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాల వద్ద పుష్పాంజలి ఘటించి నివాళి సమర్పించారు. పార్టీ ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ నినాదాలు చేశారు. ఈ మేరకువారు మాట్లాడుతూ... తెలంగాణ పదాన్ని అసెంబ్లీ రికార్డులను నుండి తొలగించి, తెలంగాణ పెరేత్తితితేనే పార్టీల నుండి సస్పెండ్ చేసే రోజుల నుండి రాష్ట్రాన్ని సాధించే వరకు సాగిన ప్రస్థానంలో బీ.ఆర్.ఎస్ పార్టీ అత్యంత కీలక పాత్ర పోషించిందని అన్నారు. సమస్త ప్రజానీకం మద్దతుతో బీ.ఆర్.ఎస్ అధినేత కెసిఆర్ తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా స్వరాష్ట్ర సాధనకు పోరాడారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చిన తీర్పే అంతిమ నిర్ణయమన్న ఆయన.. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అన్నారు. పెన్షన్ దారులు, రైతులు, రైతు కూలీలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు సైతం ఇక్కట్లు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజల పక్షాన నిలబడుతూ వారికి అండగా ఉండాలని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.కార్యక్రమంలో నేతలు రోకండ్ల రమేష్,యూనుస్ అక్బని, అష్రఫ్, అలాల్ అజయ్, గండ్రత్ రమేష్ సాజిదోద్దీన్, రోకండ్ల రమేష్,లింగ రెడ్డి,రాం కుమార్, స్వరూప రాణి, బోడగం మమతా,పర్వీనా, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అయ్య సాగర్ డిఎంకె గార్డెన్లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

అధ్యక్షతన స్టేజిపై ఉన్న నాయకుల అసమతి నీడలు అందర్నీ మాట్లాడనీయకపోవడంతో అసమతిలో నాయకులు

ఆమనగల్ ప్రతినిధి 27 ఏప్రిల్ ప్రజా దర్బార్ :

ఆమనగల్ మండలంలోని అయ్యా సాగర్ దగ్గర్లో ఉన్నటువంటి ఆధ్వర్యంలో డిఎంకె గార్డెన్ లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినారు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరైనారు కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల దుష్ట సమావేశంలో పలు వ్యక్తులు వారి మనోభావాలను వెలు వచ్చినారు కానీ అధ్యక్షత వహించినటువంటి బ్లాక్ కాంగ్రెస్ కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులకు అవకాశం ఇవ్వకపోవడంతో పలు జిల్లా కాంగ్రెస్ నాయకులు ముఖ్య కార్యకర్తలు నిరాశనలో అందరికీ అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చినాను ఎమ్మెల్యే కూడా న్యాయం చేయలేకపోయారని, ఆరోపిస్తున్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ కొనసాగుతుందని ఎన్నికల వాగ్దానాలలో ప్రజలకు ఐదు పథకాలు అమలు చేసిందని రంగారెడ్డి హైదరాబాద్ ఎత్తిపోతల పథకం కల్వకుర్తి పథకాన్ని మిగిలి ఉన్న పనులు పూర్తి చేయిస్తానని ముఖ్యమంత్రి పూర్తిచేసే దిశలో ఉన్నారని కార్యకర్త మనోభావాలను గుర్తించి ఓట్ల కొడుకు ప్రజలకు ప్రజల దగ్గరికి వెళ్ళినప్పుడు వారి సమస్యలు వేయరాదు వేసుకొని పరిష్కరించే దిశలో పనులు చేయాలని కార్యకర్తలకు హితో చెప్పారు పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి మాట్లాడుతూ దేశ స్థాయిలో రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కు రాగానే నాగర్కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగల్లో అభివృద్ధి చేస్తానని వారు తెలిపారు ఎంపీ మాట్లాడుతూ స్టేజి మీద మాట్లాడే వారిని ఉద్దేశించి ఎలా ప్రవర్తించాలో తెలియని ఎంపీ ముఖ్య నాయకులను చేయి చేసుకోవడం సమావేశంలో పలు కార్యకర్తలు జీర్ణించుకోలేకపోయారు.

కావున ఎప్పుడు ఎక్కడ ఎలా ఉండాలో వయసు మళ్ళినటువంటి పార్లమెంటు అధ్యక్షులు తెలియకపోవడం కార్యకర్తలు నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు కార్యక్రమంలో నార్కను జిల్లా వైస్ చైర్మన్ బాలాజీ పిసిసి సభ్యులు సూదిని రామిరెడ్డి శ్రీనివాస్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ మండల అధ్యక్షులు బిక్ష నాయక్ జగన్ ఇస్నాన్ డిస్టిక్ కమిటీ సభ్యులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ సభ్యులు శ్రీపాటి శ్రీనివాస్ రెడ్డి గూడూరు భాస్కర్ రెడ్డ కాంగ్రెస్ నాయకులు అద్దాల రాములు నిత్య నారాయణ చెప్పు అనంతరెడ్డి అధ్యక్షురాలు అనిత విజయ్ కుమార్ కామిడీ ముత్య నాయక్ కాంగ్రెస్ పర్యవేక్షకురాలు ఇందిరా శోభ రాణి పట్టణ నాయకులు మా అన్నయ్య మంగ్లీ రాములు కాలే మల్లయ్య జిల్లా నాయకులు కృష్ణా నాయక్ పట్టణ మైనార్టీ నాయకులు యువ నాయకులు బాబా సురేష్ ముఖ్యమైన కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదిగ కార్పొరేషన్ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించండి

- ఎస్సీ వర్గీకరణ చేస్తామని మోసం చేసిన బిజెపిని ఓడించండి
- తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ
- మంత్రి శ్రీనివాసరెడ్డి నివాసంలో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురామిరెడ్డికి దండోరా డప్పు బహుకరించి, ఆ డప్పును మోగించి ఎన్నికల శంఖారావాన్ని పూరింపజేసిన మాదిగ హక్కుల దండోరా

ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజాదర్బార్) :

తెలంగాణలో మాదిగల అభివృద్ధికి ప్రత్యేక మాదిగ కార్పొరేషన్ ను ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ను గెలిపించాలని, ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని మోసం చేసిన బిజెపిని ఓడించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ మాదిగలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంటు విజయాన్ని కాంక్షిస్తూ నగరంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డికి దండోరా డప్పుని బహుకరించి అభ్యర్థితో దండోరా వేయించి తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ, జాతీయ అధ్యక్షులు వేముల బలరాం మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశాలనుసారం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవిన్యూ శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిలు మాదిగలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తు రాష్ట్రంలో మాదిగ కార్పోరేషన్ ఏర్పాటు చేయటం హర్షించదగ్గ విషయం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజులో ఎస్సీ వర్గీకరణ చేస్తానని గద్దెనెక్కి మాదిగ, మాదిగ ఉప కులాలను విస్మరించి ఎన్నికలలో పబ్బం గడుపుకోవడానికి మళ్లీ వర్గీకరణ అంశాన్ని తీసుకొచ్చి మాదిగలను మోసం చేస్తున్న మోడీని ఓడించి గద్దె దింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న మాదిగ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుప్పల్లి శ్రీనివాస్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి సగ్గుర్తి కోటేశ్వరరావు మాదిగ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దేవరకొండ కిరణ్ మాదిగ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి దుప్పటి ప్రకాష్ బాబు మాదిగ, జిల్లా ప్రచార కార్యదర్శి నకపుడి వీరస్వామి మాదిగ, ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జి భరత్ మాదిగ, మదిర నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకయ్య బాబు మాదిగ, వైరా నియోజకవర్గ ఇన్చార్జి తడికమల్ల కాటయ్య మాదిగ, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు గురవయ్య మాదిగ, జిల్లా నాయకులు కొండ వెంకన్న మాదిగ, వెంకటనారాయణ మాదిగ, ఖమ్మం నగర కన్వీనర్ కుక్కల కృష్ణ మాదిగ, మండల అధ్యక్షులు కూసుమంచి – చెరుకుపల్లి చిన్న భద్రయ్య మాదిగ, ఖమ్మం రూరల్ – జంగం వెంకయ్య మాదిగ, నాయకులు రాజు మాదిగ, కొమ్ము రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి జరిగింది, జరిగేది కాంగ్రెస్ పార్టీతోనే

సీతక్క, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి

బెజ్జూరు, ఏప్రిల్ 28 (ప్రజాదర్బార్)

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ఆత్రం సుగుణక్కను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. గతంలో అభివృద్ధి జరిగింది, జరిగేది కూడా కాంగ్రెస్ పార్టీ తోనే అని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పోడు భూముల సమస్యలు, రోడ్లు, అటవీశాఖ అధికారుల సమస్యలు తీరాలంటే రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని అన్నారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించిన అనంతరం 6 గ్యారెంటీలతో ముందుకు సాగుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో రైతులకు, నిరుద్యోగులకు అన్యాయం చేసిందని, మిషన్ భగీరథ కుటుంబ లబ్ధి కోసం ప్రవేశపెట్టి చుక్క నీరు ప్రజలకు అందించ లేకపోయాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ఈ ప్రాంతంలో ప్రారంభిస్తే దానిని ఇతర ప్రాంతాలకు మళ్ళించారని అన్నారు. ఇక బిజెపి హయాంలో నిత్యవసర వస్తువులకు ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని, బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు చేసింది ఏమీ లేదని, చేసేది కూడా ఏమీ లేదని దుయ్యబట్టారు. మోడీ ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అందరికీ సమాన హక్కు కల్పించిన రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రైవేటు రంగానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ, ప్రజల కోసం పనిచేసే పార్టీ అని అన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ ఆదిలాబాద్ ఆడబిడ్డగా ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రావి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జెడ్పి ఇన్చార్జి చైర్మన్ కోనేరు కృష్ణారావు, మాజీ జెడ్పి చైర్మన్ సిడెం గణపతి, టిపిసిసి కార్యదర్శి అనిల్, ఎంపీపీ రోజారమణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్, మండల అధ్యక్షులు భూస శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ్ర జగ్గాగౌడ్, బషరత్ ఖాన్, తెలంగాణ జావిద్, కొండ్ర నరేందర్ గౌడ్, తంగడపల్లి మహేష్, జాహీద్ హుస్సేన్, పొల్లూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా ఉద్యోగ మేళా

నిర్మల్, ఎప్రిల్ 27 (ప్రజాదర్బార్,ప్రతినిధి)

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మల్‌లో సోమవారం రోజు ఉద్యోగ మేళా నిర్వహించను న్నారు. శని వారం జాబ్ మేళా ఫ్లెక్సీ నీ కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ డాక్టర్ జె భీమా రావు, అధ్యాపకులు ఆవిష్కరించారు. జియో మరియు ముత్తుడ్ ఫైనాన్స్ కంపెనీలలో బ్రాంచ్ రిలేషన్ షిప్ ఎక్సకుటివ్, సేల్స్ అండ్ మార్కెటింగ్ ఉద్యోగాల కోసం ఏదైనా డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన వారు అరులు. సోమవారం ఉదయం 9 గంటలకు స్థానిక డిగ్రీ కళాశాల లో నమోదు కార్యక్రమం ఉంటుంది. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.జె.భీమారావు ,టిఎస్కేసి కోఆర్డినేటర్ డా.శంకర్, కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి,.యు రవి కుమార్ టిఎస్కేసి మెంటర్ బి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9963728452, 9963497349 సంప్రదించాలని సూచించారు.

రాజన్నను దర్శించుకున్న సందీప్ కుమార్ సుల్తానియా ఐఏఎస్

వేములవాడ, ఏప్రిల్ 27, ప్రజాదర్బార్ ప్రతినిధి:

శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా ఐఏఎస్. శనివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ శ్రీ అనురాగ్ జయంతి అడిషనల్ కలెక్టర్ గౌతమి లతో కలిసి రాజన్నను దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనము చేశారు. ఆలయ పర్యవేక్షకులు నాగుల మహేష్ శేష వస్త్రము, లడ్డు ప్రసాదం అందజేశారు. వీరి వెంట ప్రోటోకాల్ పర్యవేక్ష కులు సిరిగిరి శ్రీరాములు ఎర్ల శివ సాయి స్థానిక తహసిల్దార్ మహేష్ ఉన్నారు.

నూతన గృహప్రవేశం పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యే అనీరుధ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

- పాల్గొన్న ప్రముఖ పట్టణ నాయకులు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం
- గృహ యజమాని రంగారెడ్డిగూడెం ప్రియాంక రవి

దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ నాయకులు

షాద్ నగర్ 27 ఏప్రిల్ (ప్రజాదర్బార్):

షాద్ నగర్ పట్టణంలోనీ విజయ్ నగర్ కాలనిలో రంగారెడ్డి గూడ కి చెందిన రవి నూతన గృహప్రవేశం పూజ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రదార్థాలు స్వీకరించి గృహ యజమాని ప్రియాంక, రవి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, షాద్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఏ రెడ్డి చక్రం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పురాతన కాలం నాటి వేలాల ఆలయ చరిత్రను కాపాడుకోవాలి

జైపూర్, ఏప్రిల్ 27, (ప్రజాదర్బార్) :

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల గ్రామంలో వేల సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన కాలం నాటి శ్రీగట్టు మల్లన్న స్వామి ఆలయంలో గత నాలుగు రోజుల క్రితం గుప్త నిధుల కోసం తవ్వకాలు జరపడం జరిగింది .ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ సుందిల్ల మల్లేష్ మాదిగ మాట్లాడుతూ గుప్తా నిధుల కోసం తవ్వకాలు జరిపిన నిందితులను వేంటనే అరెస్టు చేయాలని శనివారం నాడు మీడియా సమావేశంలో కోరినారు. గుప్త నిధులు కోసం శివలింగాన్ని తవ్వగా ఇట్టి విషయాన్ని పూజారి ఈవో వాళ్లు రమేష్ కి తెలుపగ ఆలయ కమిటీ ఈవో పోలీస్ వారికి గాని గ్రామ ప్రజలకు గాని దేవాదాయ శాఖకు గాని సమాచారం ఇవ్వకుండా రహస్యంగా శివలింగాన్ని యధావిధిగా సిమెంట్ తో పునః నిర్మించడం జరిగింది. ఈ విషయమై వేలాల గ్రామ ప్రజలుగా మాకు వేలాల ఆలయ కమిటీ ఈవో మీద పూర్తి అనుమానం ఉందని ఆరోపిస్తున్నామన్నారు. ఈవో ను వెంటనే విదుల నుండి శాశ్వతంగా తొలగించాలని అదేవిధంగా పూజారిపై చర్యలు తీసుకోవాలని , నిందితులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని కోరుతున్నామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుందిల్ల మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మంచిర్యల జిల్లా జనరల్ సెక్రటరీ,మీసాల తిరుపతి కాంగ్రెస్ పార్టీ వేలాల గ్రామ అధ్యక్షులు, సుందిల్ల గట్టయ్య బిఆర్ఎస్ పార్టీ వేలాల గ్రామ అధ్యక్షులు ,గ్రామ యవత, మీసాల రాజకుమార్, మీసాల హరీష్, మీసాల జశ్వంత్, సుంకరి అజేయ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ వాల్యుయేషన్, రీకౌంటింగ్‌కు చివరి తేదీ మే 02. కె. దేవరాజం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా 27 ఏప్రిల్ (ప్రజాదర్బార్)

ఇంటరీడియక్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు ఈ నెల 24 వ తేది రోజున ప్రకటించ బడినవి. ఈ ఫలితాలలో ఫెల్ అయిన ఇంటర్మీడియట్ ప్రథమ సం., ద్వితీయ సం. విద్యార్థులు వారి పలక్ష ఫీజులను మే నెల 2వ దేది లోపు వారు చదువుతున్న, చదివిన కళాశాలలో చెల్లించవలెను. మే నెలి 2వ నేది తర్వాత ఫీజు చెల్లింపుకు అవకాశము లేదు. ఇంప్రూమెంట్ వ్రాయదెలచిన ప్రథమ సం. విద్యార్థులు కూడ వారి ఫీజులు మే 2వ తేది లోపుగా వారి వారి కళాశాలలలో చెల్లించవలెను. వ్యాల్యుయేషన్ మరియు రీ కౌంటింగ్ కొరకు ధరఖాస్తు చేసుకోదలచిన విద్యార్థులు కూడ మే 2వ తేది లోపుగా వారికి దగ్గరగా ఉన్న మీసేవా కేంద్రాల ద్వారా ధరఖాస్తు చేసుకోవాలి . అన్ని మేనేజ్ మెంట్ల జూనియకే కళాశాలల ప్రిన్సిపల్స్ గడువు తేది లోపుగా ఫేలయిన విద్యార్థుల నుండి ఫీజులు సేకరించి ఆన్ లైన్ ద్వారా ఇంటరీ ప్రొడియట్ బోర్డు చెల్లించుటకు ఆదేశాలు జారిచేయనైనది. మే నెల 24వ తేది నుండి జూన్ 1వ తేది వరకు %ఆజుఐజూ%-మే-2024 పరీక్షలు నిర్వహించబడును.

అంబేద్కర్ ఆశయాలు రానున్న తరాలకు మార్గదర్శకాలు

- మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ ,ప్రజా దర్బార్, ఏప్రిల్ 27, :

అంబేద్కర్ ఆశయాలు రానున్న నేటి తరంతో పాటు రానున్న తరాలకు మార్గదర్శకాలని అలాగే మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటు పడాలని బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. పట్టణంలోని సుభాష్ నగర్ లో సారిపుత్త బుద్ధ విహార్ కమిటి, యువ సంఘటన కమిటి ఆధ్వర్యంలో డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగురామన్న పాల్గొన్నారు. ముందుగా గౌతమ బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించిన అనంతరం బౌద్ధ వందనం సమర్పించారు. అనంతరం ఆ మహనీయుడు చేసిన సేవలను స్మరించుకున్నారు. . ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ... దేశానికి దశ, దిశా చూపిన రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ చేసిన సేవలు మరవేలనివని అన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీసుకుంటూ వారి బాటలో నడవాలని సూచించారు.కార్యక్రమంలో అన్నెలా వసంత్, తో పాటు సభ్యులు చంద్రశేఖర్ భగత్, అవినాష్ పాటిల్, వినోద్ పరేకార్, దమ్మపాల్ జీవనే, ప్రశాంత్ తెలంగ్, లోకేష్ పాటిల్, దీపక్ కానిండే, నాగానంద్ తెలంగ్ తదితరులు పాల్గొన్నారు

కురుమల ఆత్మీయ సమ్మేళానాన్ని విజయవంతం చేయండి

- మోటికే చంద్రశేఖర్ కురుమ

మల్కాజిగిరి, ఏప్రిల్ 27,(ప్రజాదర్బార్):

ఈ నెల 29న హైదరాబాద్ గాంధీ భవన్‌లో జరిగనున్న కురుమల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న కురుమ సోదరు లు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజ యవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ మోటికే చంద్రశేఖర్ కురుమ పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పా టు కురుమ సంఘం నాయకులు హాజ రవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమలకు సంబం ధించిన పలు డిమాండ్లను సీఎం రేవం త్ రెడ్డికి తెలియ చేస్తామని ఆయన చెప్పారు. ముఖ్యంగా ట్యాంక్ బండ్ పై తెలంగాణ రైతంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్ర హం పెట్టాలని డిమాండ్ చేశారు. అలా గే ప్రభుత్వం లో ఉన్న కార్పొరేషన్లను కురుమలకు కేటాయించాలని కోరారు. గాంధీ భవన్ లో జరిగే మొదటి కురు మల ఆత్మీయ సమావేశానికి కురుమ లంతా పెద్ద ఎత్తున తరలి రావాలని మోటికే చంద్రశేఖర్ కురుమ ఈ సంద ర్భంగా పిలుపునిచ్చారు.

రాజ్యాంగబద్ధ పదవులలో గిరిజనులకు పెద్దపీట వేసిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ

ఉట్నూర్‌లో జరిగిన గిరిజన మోర్చా సమ్మేళన కార్యక్రమంలో అదిలాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి గోడం నగేష్

ఉట్నూర్ , ప్రజా దర్బార్, ఏప్రిల్ 27 :

విద్యా, ఉద్యోగ కల్పనతో పాటు రాజకీయాలలో, రాజ్యాంగబద్ధ పదవులలో గిరిజనులకు పెద్దపీట వేసిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని స్పష్టం చేశారు అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ .. ఉట్నూర్ మండల కేంద్రంలో జరిగిన గిరిజన మోర్చ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన బీజేపీ గిరిజన మోర్చ విభాగం కార్యకర్తలకు ఎన్నికల విషయమై దిశానిర్దేశం చేశారు..కేంద్ర మంత్రివర్గంలో ఏడుగురు గిరిజనులకు చోటివ్వడమే కాకుండా ఆదివాసి బిడ్డను ప్రథమ పౌరురాలిగా చేసిన ఘనత బీజేపీ పార్టీదని తెలిపారు..65 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో గిరిజన గూడలు కనీస మౌలిక వసతులకు కూడ నోచుకోలేదని,1987 లో ఆదివాసి గ్రామాలకు పాఠశాలలు వచ్చాయని, స్వాతంత్ర్యం వచ్చిన 40 సంవత్సరాల వరకు గిరిజన గ్రామాలలో పాఠశాల అంటే ఏమిటో కూడ తెలియకుండ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని,స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండే గిరిజన గ్రామాల్లో పాఠశాలలు ఉంటే ప్రస్తుత పరిస్థితిలో మార్పు ఉండేదని, ప్రస్తుతం గిరిజనుల వెనుకబాటుతనానికి నైతిక బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు.. ఎప్పుడు లేని విధంగా గిరిజనుల కోసం లక్ష 24 వేల నిధులు బడ్జెట్ లో కేటాయించి, అమలుపరిచిన ఏకైక ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమని తెలిపారు..కొలాం, తోటి వంటి అత్యంత వెనుకబడిన తెగల కోసం 24 వేల కోట్ల %ఆజఊస్త్ర% నిధులను కేటాయించి కొలాం, తోటి గ్రామాలలో సమూల అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు...ఈరోజు వివిధ రంగాలలో రాణిస్తున్నా గిరిజనులను గుర్తించి పద్మశ్రీ, పద్మభూషణ్ వంటి అవార్డులతో సత్కరించి గిరిజనుల పట్ల అపారమైన గౌరవాన్ని కనబరిచిన ఏకైక ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమని తెలిపారు..నా రాజకీయ జీవితం ఓ తెరిచిన పుస్తకమని,గిరిజన గ్రామాల పట్ల, గిరిజనుల పట్ల పూర్తి చిత్తశుద్ధి ఉందని,గిరిజన గ్రామాలలోని అన్ని సమస్యలను సమూలంగా పరిష్కరించుకుందామని, నరేంద్రమోడీ కెప్టెన్సీలో పనిచేసేందుకు అవకాశం కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమన్న, గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు మరపరాజు, పార్లమెంట్ ఎస్టీ మోర్చ కన్వీనర్ రితేష్ రాథోడ్ , ఎస్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట్నాక్ విజయ్ ,ఆసిఫాబాద్ జిల్లా ఎస్టీ మోర్చ అధ్యక్షులు కోవా విజయ్ , గిరిజన మోర్చ జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

- భక్తులకు అన్న వితరణ చేసిన మామిడిపల్లి గోపాల్ రెడ్డి, శిల్ప దంపతులు
- అన్నదానానికి 5వేలు, 50 కిలోల బియ్యం విరాళం అందజేసిన దేవునిపల్లి భాస్కర్ గౌడ్
- దేవాలయ అభివృద్ధికి 5000 రూపాయలు విరాళం అందజేసిన సుగుణ సాయి చందు

షాద్ నగర్ 27 ఏప్రిల్ (ప్రజాదర్బార్):

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామ స్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చర్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మామిడిపల్లి గోపాల్ రెడ్డి, శిల్ప దంపతులు దేవాలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమానికి దేవునిపల్లి భాస్కర్ గౌడ్ 5వేలు, 50 కిలోల బియ్యం విరాళం అందజేశారు. భజన భక్త బృందం సభ్యురాలు సుగుణ సాయి చంద్ దేవాలయ అభివృద్ధికి 5000 రూపాయలు విరాళం అందజేశారు. నగర్ నరసింహారెడ్డి 50 కిలోల బియ్యం ఒక నూనె ప్యాకెట్ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన గోపాల్ రెడ్డి దంపతులను మరియు అన్నదానానికి దేవాలయాలకు విరాళం అందజేసిన దాతలు భాస్కర్ గౌడ్, నరసింహారెడ్డి, సుగుణ సాయి చందులను ఆలయ అర్చకులు కృతజ్ఞతలు తెలిపి శాలువా పూలమాలలతో సన్మానించారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, క్యూసెట్ శ్రీనివాస్, లక్ష్మణ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకర్ గౌడ్, యాదగిరి, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, వీఆర్వో బచ్చన్న, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా 27 (ప్రజాదర్బార్) :

రేగొండ మండలం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 30వ తేదీ రోజున రేగొండ మండల కేంద్రంలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా రానున్నారని, ఇట్టి సభను విజయవంతం చేయాలని జభూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుజ గారు పిలుపునిచ్చారు. ఈరోజు(శనివారం) రేగొండ మండల కేంద్రంలోని ఎస్. ఎల్. ఎన్ గార్డెన్స్ లో మండల పార్టీ అధ్యక్షులు యిప్పకాయల నరసయ్య అధ్యక్షతన ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ...పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 30వ తేదీ రోజున రేగొండ మండల కేంద్రంలోని పరకాల రోడ్డులోని నూతన పెట్రోల్ పంపు వెనకాల ఉన్న స్థలంలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా రానున్నారని తెలిపారు. ఈ సభకు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని అన్నారు. ప్రధాని మోదీని ఓడించి, రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని కోరారు. పదేళ్ల పాలనలో రాష్ట్రానికి బీజేపీ చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని ఆ పార్టీ నాయకులను ప్రశ్నించారు.

సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్...

మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వెనకాల ఉన్న స్థలంలో జరుగుతున్న ఏర్పాట్లను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే జీఎస్సార్ పరిశీలించారు. సభకు వివిధ రూట్లలో వచ్చే వాహనాలను వారికి కేటాయించిన పార్కింగ్ ప్రాంతాలలో పార్కింగ్ చేసేలా చూడాలని చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, రేగొండ ఎస్సై రవి కుమార్ లకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. సభ సక్సెస్ కొరకు వివిధ పనులకు కమిటీలను వేసి, స్థానిక నాయకులకు ఎమ్మెల్యే జీఎస్సార్ బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు ఉన్నారు.

పోలింగ్ స్టేషన్లలో సంబంధిత బూత్ స్థాయి అధికారుల ద్వారా మే నెల 08 తేది వరకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ ,ప్రజా దర్బార్, ఏప్రిల్ 27 :

పోలింగ్ స్టేషన్ లలో సంబంధిత బూత్ స్థాయి అధికారుల ద్వారా 25.04.2024 నుండి 08.05.2024 వరకు ఓటరు సమాచార స్లిప్‌లు పంపిణీ చేయడం జరుగుతున్నదని ఆదిలాబాద్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజర్షి షా ఆన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కింది అధికారులతో ఇన్‌ఛార్జ్ లుగా ఫిర్యాదు పర్యవేక్షణ సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని శనివారం తెలిపారు.

ఫిర్యాదుల కొరకు : 007-అదిలాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ మానిటారింగ్ సెల్ ఇంచార్జ్ అధికారి శ్రీ. సంపతి శ్రీనివాస్ తహశీల్దార్, సంప్రదించవలసిన నంబరు 7670858440.

008-బోథ్ అసెంబ్లీ సెగ్మెంట్ మానిటారింగ్ సెల్ ఇంచార్జ్ అధికారి శ్రీ. జి. తుకారాం, తహశీల్దార్, ఇచ్చోడ సంప్రదించవలసిన నంబరు 9440995663.

కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ఫిర్యాదు, టోల్ ఫ్రీ నంబర్లు, 1950 1800 425 1939

ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణీకి సంబంధించి ఏవైనా ఫిర్యాదులకు పైన పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ తెలిపారు.

మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటు చేయడం ఖాయం

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్

ప్రజా దర్బార్, పెద్ద శంకరంపేట

పెద్ద శంకరంపేట్... పార్లమెంటు ఎన్నికల్లో 400కు పైగా స్థానాలు గెలుచుకొని మూడోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో చిలపల్లి కమలాపూర్ గ్రామాలకు చెందిన 50 మంది కి పైగా యువకులు బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు.. దేశవ్యాప్తంగా యువకులు మహిళలు అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారు అన్నారు.. గ్రామాలలో బిజెపి కార్యకర్తలు నాయకులు ఇంటింటికి వెళ్లి కేంద్రం చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ మూడోసారి కమలం గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని వివరించాలన్నారు.. జహీరాబాద్ ఎంపీగా తనను ఆశీర్వదించి గెలిపించాలన్నారు. ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మాజీ సర్పంచ్ లు అశోక్ సూర్య ప్రకాష్ శ్రీశైలం.. శ్రావణ్ కుమార్ మంగళ కృష్ణ గంగారెడ్డి.. చిలపల్లి కమలాపూర్ గ్రామాలకు చెందిన రోషి రెడ్డి కృష్ణారెడ్డి గంగయ్య దుర్గేష్. దావిద్ శివకుమార్ జాడు రమేష్ లక్ష్మణ్ శ్రీనివాస్ రమేష్ వెంకటేష్ భాస్కర్లతో పాటు పలువురి యువకులు అధిక సంఖ్యలో బిజెపిలో చేరారు.

రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా కేపిహెచ్బి డివిజన్‌లో బిఆర్ఎస్ కార్పొరేటర్ ప్రచారం

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :

బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని కెపిహెచ్బి డివిజన్లోని ధర్మారెడ్డి కాలనీ నుంచి 3 ఫేస్ వరకు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హయాంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కేపీహెచ్బీ డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుకున్నామని.. బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకునే దిశగా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ డివిజన్ నుంచి అత్యధిక మెజారిటీ ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, కట్టా నరసింహారావు, రాజేష్, సాయి శ్రీనివాస్, పాతూరి గోపి, వెంకటరెడ్డి, గోపాల్, కృష్ణమూర్తి, శేఖర్ రెడ్డి, రామయ్య, గఫూర్, మహబూబ్, రాంబాబు నాయుడు, శ్రీరామ్మూర్తి, జిఎల్ఎన్ రెడ్డి, సాంబశివరావు, త్రినాథ్, భవాని, భారతి, రమాదేవి, లత, వెంకటలక్ష్మి, పద్మ, సుకన్య, సంగీత, సుబ్బలక్ష్మి, అనురాధ, కృష్ణకుమారి, కుమారి, బేగం రాజేశ్వరి, నగీన, జాన్ బీ, సైరా భాను, కాంతమ్మ, లక్ష్మి, మల్లికాంబ, గణేష్ నాయక్, రాజా వెంకటరావు, తిరుపతి, అల్లం వెంకటేశ్వరరావు, పలవల నాయుడు, గిరి యాదవ్, పెద్దిరాజు, నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా మరకత శ్రీలక్ష్మీ గణపతి అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు

తెలంగాణ సెక్రటేరియట్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ ప్రత్యేక పూజలు

అల్వాల్, ఏప్రిల్ 27 (ప్రజాదర్బార్):

అల్వాల్ పట్టణ పరిధి కానాజిగుడాలో వెలసిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో శనివారం రెండవ రోజు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక మరకత శ్రీలక్ష్మీ గణపతి అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం సంకట హర చతుర్థి పురస్కరించుకొని ప్రత్యేక హోమాలు జరిపించారు. వేకువ జామున స్వామికి సుప్రభాత సేవ, విశేష అభిషేకము, నవగ్రహ పూజలు జరిపారు. శనివారం జరిగిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు ఆమెను ఆలయ మర్యాదలతో సత్కరించి, స్వామి వారి మేమెంటో, తీర్థ ప్రసాదాలు అందజేశారు. బ్రహ్మోత్సవాల క్రతువును దగ్గర ఉండి ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరంజ్యోతి, శ్రీయ, సిద్దు, వెంకట్రావు, భక్తులు, పాల్గొన్నారు.

హస్తం గుర్తుకే ఓటేద్దాం.. కాంగ్రెస్ పార్టీనే గెలిపిద్దాం

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

శేరిలింగంపల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :

హస్తం గుర్తుకే ఓటేద్దాం.. కాంగ్రెస్ పార్టీ నే గెలిపిద్దామని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తరపున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవాలని 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కోరారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు సంజీవ రెడ్డి బి.కృష్ణ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి డివిజన్ పరిధిలోని ధరణి నగర్లో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి.డాక్టర్.జి రంజిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, గుడ్ల శ్రీనివాస్, సంగమేష్, అగ్రవాసు, బాలస్వామి, పి.రాజబాబు, మహీందర్ రెడ్డి, సత్యనారాయణ, గోపాల్, చారి, రాజు యాదవ్, వెంకటేశ్వరరావు, అంథోనీ రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్ గుప్తా, ప్రసాద్, కాపా శ్రీనివాస్, మహేష్, మీసాల జనయ్య, సన్యాసిరావు, బాలస్వామి సాగర్, ప్రకాష్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, రాజ్యలక్ష్మి, శ్యామల, సూర్యకుమారి, పర్వీన్, యస్మిద్, మహముదా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ మరియు బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

14, 014

కంది శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో... కాంగ్రెస్ పార్టీలో చేరికలు...

ఆదిలాబాద్ ,ప్రజా దర్బార్, ఏప్రిల్ 27 :

ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో చేరికల సునామీ కొనసాగుతోంది. అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు ముమ్మరంగా జరుగు తున్నాయి. పట్టణంలోని ప్రజాసేవా భవన్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గవ్యాప్తంగా పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. జైనథ్ మండలం మేడిగూడకు చెందిన జైనథ్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ క్యాతం శివ ప్రసాద్ రెడ్డి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. అలాగే బీఆర్ఎస్ మైనార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పర్వినా సుల్తానా సైతం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. జైనథ్ మండలంలోని ఆయా గ్రామాలతోపాటు పట్టణంలోని వివిధ వార్డుల నుండి పెద్దసంఖ్యలో కాంగ్రెస్‌లో చేరగా వారందరికీ కంది శ్రీనివాసరెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. రానున్న పార్లమెంట్‌తోపాటు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించేందుకు అందరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, తలమడుగు, జైనథ్ జడ్పీటీసీలు గోక వెంకట్‌రెడ్డి, అరుంధతి వెంకట్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజాని, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ, కౌన్సిలర్ దర్శనాల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్‌రావు, బాయిన్‌వార్ గంగారెడ్డి, కిజర్‌పాషా, బండి దేవిదాస్‌చారి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో ముమ్మర తనిఖీలు చేపట్టిన జిల్లా ఎస్పీ

ఆదిలాబాద్ ,ప్రజా దర్బార్, ఏప్రిల్ 27 :

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎటువంటి మద్యం, గంజాయి, డబ్బు అక్రమంగా తరలించకూడదనే ఉద్దేశంతో ఆకస్మికంగా ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో పట్టణంలోని రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా జిల్లాలో మాదకద్రవ్యాలను సంపూర్ణంగా రూపుమాపాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా సిఆర్పిఎఫ్ సిబ్బంది మరియు డాగ్ స్క్వాడ్ సిబ్బందితో మాదకద్రవ్యాలను గుర్తించే విధంగా తనిఖీలను నిర్వహించడం జరిగింది. తనిఖీలలో భాగంగా ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ మరియు పరిసర ప్రాంతాలు, ఠాకూర్ హోటల్ వద్ద గల ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. తదుపరి ఠాగూర్ హోటల్ వద్ద ఆదిలాబాద్ పట్టణంలోకి వచ్చే వాహనాలను బస్సులను తనిఖీ చేసి జిల్లాలోనికి ఎటువంటి మద్యం, డబ్బు, గంజాయి, మాదకద్రవ్యాలు రాకుండా పటిష్టమైన తనిఖీ నిర్వహిస్తున్న తెలియజేశారు. అదేవిధంగా మహారాష్ట్రలో ఎన్నికల సందర్భంగా సరిహద్దుతో ఉన్న తలమడుగు మండలం లక్ష్మీపూర్ చెక్ పోస్ట్ మరియు మాండవి నందుగల పిప్పల్ గావ్ పాట చెక్పోస్టును తనిఖీ చేయడం జరిగింది. మహారాష్ట్ర నుండి ఆదిలాబాద్ కు వచ్చే వాహనాలు మరియు మహారాష్ట్ర వైపు వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. సిబ్బంది 24 గంటలు అప్రమత్తతో ఉంటూ ఎటువంటి డబ్బు, మద్యం, గంజాయి, ఓటర్లను ప్రభావితం చేసే బహుమతులు వాటిని అనుమతించకూడదని తెలియజేశారు. వాహనాలు తనిఖీల క్రమంలో వీడియో గ్రఫీ తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీలలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి మరియు రెండవ పట్టణ సీఐ ఏ అశోక్, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ శిబిరం

సిహెచ్. రఘు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా 27 ఏప్రిల్ (ప్రజా దర్బార్)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ అండ్ మానేజింగ్ డైరెక్టర్, ఎస్. ఏ. టి. ఎస్. మరియు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అనుమతితో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వేసవిలో నిర్వహించనున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణకు కోచ్ ల నుండి దరఖాస్తును ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి సి హెచ్ రఘు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తముగా (10) కేంద్రాలలో మే 01. 2024 నుండి 31 మే 2024 వరకు వివిధ క్రీడా అంశాలలో ఈ శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉత్సాహ వంతులైన కోచ్ లు తమ పూర్తి వివరములతో 29 ఏప్రిల్ 2024 సాయంత్రము 4 గంటల లోపు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి, జయశంకర్ భూపాలపల్లి వారి కార్యాలయము రూమ్ న. %ఓ-25/జు,ఱఀర్ప%, భూపాలపల్లి నందు వారి ధరఖాస్తులు సమర్పించవలెను. 14 సం. లోపు వయసు కలిగిన బాలబాలికలు ఈ శిక్షణ శిబిరములో పాల్గొనుటకు అరులు. అందుకు గాను ఫిసికల్ డైరెక్టర్లు (%ఆఈ%'%ర%), వ్యాయమ ఉపాధ్యాయులు (%ఆజూఊ%'%ర%), సీనియర్ క్రీడా కారులు మరియు జాతీయ స్తాయి క్రీడాకారులు ఈశిక్షణ శిబిరాలు నిర్వహించవచ్చును.ఇతర వివరాలకు సెల్ న. 9618011096, 8328577652 లను సంప్రదించగలరు.

107వ వసంతంలోకి ఉస్మానియా విశ్వవిద్యాలయం

హైదరాబాదు, 27 ఏప్రిల్ (ప్రజా దర్బార్):

హైదరాబాద్ రాజ్యంలో ఏర్పాటు చేసిన ప్రధాన విశ్వవిద్యాలయం ఉస్మానియా. ఉస్మానియా హైదరాబాద్ 7వ నిజాం ఫత్ జంగ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ఆసఫ్ జా చే 1917లో స్థాపించబడింది. దీని స్థాపనకు సంబంధించిన ఫర్మానాను 1917, ఏప్రిల్ 26న జారీ చేశారు. హైదరాబాదు పట్టణ అభివృద్ధి సంస్థ (హుడా)చే వారసత్వ కట్టడంగా గుర్తించబడింది. ఎందరో విద్యావేత్తలను, శాస్త్రవేత్తలను, మేధావులను, రాజకీయ నాయకులను(ప్రధాన మంత్రి పి.వి.నరసింహ రావు)లాంటి వారిని అందించినది. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు ప్రాంతంలో తెలంగాణలో ఏర్పాటుచేసిన ప్రప్రథమ విశ్వవిద్యాలయం. హైదరాబాదులోని ప్రస్తుత ఆబిడ్స్ ప్రాంతంలో ఒక అద్దె భవనంలో తరగతులు ప్రారంభించగా, 1939లో ప్రస్తుత ఆర్ట్స్ కళాశాల భవనం నిర్మించబడింది. 1919లో కేవలం ఇంటర్మీడియట్ తరగతులతో ప్రారంభించగా, 1921 నాటికి డిగ్రీ, 1923 నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ తరగతులు ప్రారంభమయ్యాయి. ప్రారంభ సమయంలో ఉర్దూ బోధనా భాషగా ఉండగా, స్వాతంత్ర్యానంతరం 1948 నుంచి ఆంగ్లం బోధనా భాషగా మారింది.

భవన నిర్మాణం : భవనాల నిర్మాణానికి ఆర్కిటెక్టుగా సయ్యద్ అలీ, రజా, నవాబ్ జయంత్ సింగ్ బహదూర్ లను నిమమించారు. వారు అమెరికాలోని కాలిఫోర్నియా స్టాన్?ఫోర్డ్, హార్వర్డ్, కొలంబియా, బ్రిటన్ లోని ఆక్స్ పర్డ్, కేంబ్రిడ్జ్ మొదలైన విశ్వవిద్యాలయాలను సందర్శించి వచ్చారు. బెల్జియానికి చెందిన ఇ.జస్పార్ ను సలహాదారుగా నియమించి లా, ఇంజరీరింగ్, ఆర్ట్స్ కళాశాల లైబ్రరి, సెనేట్ హాలు వంటి భవనాలను నిర్మించారు. ఆర్ట్స్ కాలేజి భవనానికి 1923 జూలై 5న పునాదులు వేసి, 1939 డిసెంబరు నాలుగవ తేదీన పూర్తి చేసారు. అదే రోజున హైదరాబాదు నిజాము దీనిని ప్రారంబించాడు. నైజాంలో విద్యాశాఖ మంత్రిగా ఉండిన అక్బర్ హైదర్ చాన్సెలర్‌గా, నవాబ్ మెహదీయార్ జంగ్ బహదూర్ వైస్ ఛాన్సెలర్‌గా నియమితులయ్యారు. 1949లో హైదరాబాదు రాష్ట్రం భారతదేశంలో విలీనం కావడంతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉర్దూ మాధ్యమాన్ని రద్దు చేసి ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశ పెట్టారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వందేమాతర ఉద్యమం : భారత జాతీయ కాంగ్రెస్ ప్రభావం హైదరాబాద్ సంస్థానంలో మొదటి నుంచీ ఏదో ఒక విధంగా ఉండేది. 20 శతాబ్ది మొదటి దశకంలో వందేమాతరం ఉద్యమ ప్రభావంతో కేశవరావు కొరాట్కర్, వామననాయక్ మొదలైన మేధావులు జాతీయ భావాల వ్యాప్తికి కృషి చేశారు. 1918లో హైదరాబాద్‌లో మొదటి కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేయడంలో వామన్ నాయక్ కృషి విశేషంగా ఉంది. గాంధీయుగం ప్రారంభమైన తరువాత ఖిలాఫత్, సహాయ నిరాకరణ తదితర ఉద్యమాలు సంస్థాన ప్రజల్లో చైతన్య శీలతను పెంపొందించాయి. 1937లో బ్రిటిష్ ఇండియాలో కొత్త రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాలు సంస్థానాలలో ప్రజాస్వామ్య ఉద్యమాలను పురిగొల్పాయి. మధ్యతరగతి ప్రజలు చురుగ్గా పాల్గొన్న ఈ ఉద్యమాలు హైదరాబాద్ సంస్థానంలో స్టేట్ కాంగ్రెస్ ఏర్పాటుతో పరాకాష్టకు చేరాయి.1938లో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆవిర్భవించింది. నిద్రాణమై ఉన్న తెలంగాణ ప్రజలను జాగృత మొనర్చడానికి "ఆంధ్ర మహాసభ" కృషి చేయగా సంస్థానంలో రాజకీయ స్వాతంత్ర్యానికి, బాధ్యతాయుత ప్రభుత్వ ఏర్పాటు మొదలైన లక్ష్యాలకు స్టేట్ కాంగ్రెస్ పాటుపడింది. ప్రజాదరణ అంతకంతకూ పెరుగుతుండడంతో కలవరపడిన నిజాం ప్రభుత్వం 1938వ సంవత్సరం సెప్టెంబర్ మాసంలో స్టేట్ కాంగ్రెస్‌ను నిషేధించింది. ఈ నిషేధానికి వ్యతిరేకంగా స్టేట్ కాంగ్రెస్ నాయకులు సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించారు. రెండు నెలల పాటు కొనసాగి గాంధీజీ సూచన మేరకు ఆగిపోయిన. ఈ సత్యాగ్రహోద్యమం విద్యార్థులను అపూర్వంగా కదిలించింది. ఈ చైతన్యం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వందేమాతరం ఉద్యమంగా పర్యవసించింది. భారత స్వాతంత్ర్యోద్యమంలో నూతన స్ఫూర్తిని, ఉత్తేజాన్ని కలిగించిన వందేమాతర గీతం ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల్లో జాతీయతా భావాన్ని, దేశభక్తిని ప్రోత్సహించింది'. యూనివర్శిటీ వసతి గృహాలలోని విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించేవారు. నిజాం ప్రభుత్వం ఈ గీతాలాపనను నిషేధించింది. విద్యార్థులు ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరించారు. ఆ నిషేధాన్ని తొలగించాలని విద్యార్థులు డిమాండ్ చూశారు. తొలగించక పోగా ఆలపించిన విద్యార్థులను రాత్రికి రాత్రి హాస్టల్ల నుంచి పంపించివేశారు. వారికి మద్దతుగా విశ్వవిద్యాలయ విద్యార్థులు సమ్మె చేశారు. రెండు వారాల పాటు సమ్మె జరిగిన పిమ్మట క్షమాపణ చెప్పి కళాశాలలకు రావాలని, లేని పక్షంలో యూనివర్శిటీ నుంచి బహిష్కరిస్తామని అధికారులు అల్టిమేటం ఇచ్చారు. విద్యార్థులు లెక్కచేయలేదు. తమ సమ్మెను కొనసాగించారు. సంస్థానంలోని అన్ని ప్రాంతాల విద్యార్థులు సమ్మెలో చురుగ్గా పాల్గొన్నారు. ఫలితంగా వందలాది విద్యార్థులను యూనివర్శిటీ నుంచి బహిష్కరించారు. ఇలా బహిష్కరణకు గురైన విద్యార్థులను ఏ విశ్వవిద్యాలయంలో, కళాశాలలో చేర్చుకోరాదని ఇంటర్ యూనివర్శిటీ బోర్డుకు ఓయూ అధికారులు ఫిర్యాదు చేశారు. అయితే నాగపూర్ విశ్వవిద్యాలయం వారు ఈ బహిష్కృత విద్యార్థులను చేర్చుకున్నారు. ఇలా విద్యాభ్యాసాన్ని కొనసాగించిన వారిలో పీవీ నరసింహారావు, నూకల రామచంద్రారెడ్డి, మొదలైన వారున్నారు. మరోదశలో అధికారులు తాము జారీ చేసిన ఆజ్ఞను రద్దు చేసి వందేమాతరం పాట పాడడానికి అనుమతి ఇచ్చారు.

వ్యాస రచయిత :
డా.తూము విజయ్ కుమార్,
చరవాణి- 9492700653

ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్ల అద్దాలు అందజేసిన పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజాదర్బార్) :

ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి చలువ కళ్ల అద్దాలు (కూలింగ్ గ్లాసెస్) ను శనివారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అందజేశారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని మండుటెండలో ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా పనిచేస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి హైదరాబాదుకు చెందిన వైపిఎస్ హాస్పిటల్ డాక్టర్ షేక్ యాకుబ్ పాషా మానవత్వంతో వితరణగా అందజేసిన చలువ కళ్ల అద్దాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా ట్రాఫిక్ సిబ్బందికి అందజేశారు. మండుటెండలో డ్యూటీ చేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా కూలింగ్ గ్లాసెస్ ఉపయోగించుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, ట్రాఫిక్ సీఐ మోహన్ బాబు, ఎస్సైలు రవి, సాగర్ పాటు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిజెపికి ఓటు వేసి గెలిపించుకోవాలి..

బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి.

మోమిన్ పేట ఏప్రిల్ 27 ప్రజా దర్బార్.

బిజెపికి ఓటు వేసి చేవెళ్ల పార్లమెంటు బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని మోమిన్ పేట మండల బిజెపి అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మండల ఇన్చార్జి మల్లేష్ యాదవ్ ఓటర్లను అభ్యర్థించారు. శనివారం మండల పరిధిలోని కొల్కొంద గ్రామంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని చూసి తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మైపాల్, బీజేవైఎం ఆర్.టి.ఐ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, కార్యదర్శి నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, మండల ఓబీసీ అధ్యక్షులు వెంకట్, బూత్ అధ్యక్షులు రాజశేఖర్, భాస్కర్, సంగారెడ్డి, లక్ష్మారెడ్డి, సంతోష్, బాలరాజ్, ప్రసాద్, శ్రీనివాస్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కీసరలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించిన మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

కీసర,ఏప్రిల్ 27,ప్రజా దర్బార్: మల్కాజిగిరి పార్లమెంట్ మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని కీసర మండల కేంద్రంలో శనివారం భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో జరిగిన భారత రాష్ట్ర సమితి 23వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేసిన మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూరి మల్లారెడ్డి. ఈ సందర్భంగా గులాబీ జెండాను ఎగరవేసిన అనంతరం వారు మాట్లాడుతూ,2001 ఏప్రిల్ 27 వ తారీఖున జలదృశ్యంలో కొద్దిమంది వ్యక్తులతో ఉద్యమ నేత తెలంగాణ బాపు కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించడం జరిగింది.అని అన్నారు పార్టీని స్థాపించిన తొలి రోజుల్లో సమైక్యాంధ్ర వలస పాలకులు,తెలంగాణ ద్రోహులు కెసిఆర్ ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారని,అవమానించారని, అన్ని రకాల అవమానాలను తట్టుకొని తెలంగాణ ఉద్యమం కోసం అహర్నిశలు కష్టపడి,సబ్బండ వర్గాలను ఏకతాటిపై తీసుకొచ్చి చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణను సాధించడం జరిగిందని,తెలంగాణను సాధించే క్రమంలో ఎందరో అమరులయ్యారని, అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చి అన్ని వర్గాల జీవితాలలో వెలుగును నింపిన మహోన్నత వ్యక్తి కెసిఆర్ అని అన్నారు.సుమారు 65 లక్షల మంది సభ్యత్వాలతో దేశంలోనే బలంగా ఉన్న ఏకైక ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ అని,జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ 10 నుండి 12 పార్లమెంట్ స్థానాలను గెలవబోతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు చామకూర భద్రారెడ్డి,కీసర మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జలాల్ పురం సుధాకర్ రెడ్డి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, పీఏసీ చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి, నాయకపు వెంకటేష్,బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు

పాల్పడేవారు నేర ప్రవృత్తి మార్చుకోవాలి

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

జిల్లాలో గంజాయి అక్రమ రవాణా పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ సురేష్ కుమార్.

ఆసిఫాబాద్ : (ప్రజాదర్బార్ జిల్లా ప్రతినిధి)

జిల్లాలో గంజాయి రవాణాని పూర్తిగా నివారించడానికి జిల్లా ఎస్పీ గారు ఒకరోజు అనగా శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి శనివారం సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక డ్రైవ్ ని నిర్వహించడం జరిగింది. అనంతరం ఆసిఫాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో పాత నేరస్తులు మరియు గంజాయి కేసులో దొరికిన వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

డిజిపి మరియు నార్త్ జోన్ ఐజి ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయిని పూర్తిగా నివారించడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. దీనికిగాను జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో మరియు షాపులలో అనుమానం వచ్చిన ప్రదేశాలలో సోదాలు నిర్వహించడం జరిగింది.దీనికోసం వెహికల్ చెకింగ్ మరియు ట్రైన్ చెకింగ్ మరియు సస్పెక్ట్ ప్లేసెస్ మరియు పాత నేరస్తుల ఇండ్లను సోదా చేయడానికి ప్రత్యేక టీములను ఏర్పాటు చేయడం జరిగింది.

వెహికల్ చెకింగ్ ను మూడు ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగింది అవి

1. వన్జీరి చెక్పోస్ట్
2. సిర్పూర్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు చెక్పోస్ట్
3. శివాజీ చౌక్ చింతలమానపల్లి పిఎస్ చెక్పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది.

అదేవిధంగా ట్రైన్ చెకింగ్ కోసం రెండు చెక్పోస్ట్ పాయింట్లను ఏర్పాటు చేయడం జరిగింది అవి

1. కాగాజ్ నగర్ రైల్వే స్టేషన్
2. సిర్పూర్ రైల్వే స్టేషన్

వీటితో పాటుగా అనుమానాస్పద స్థలాలు మరియు పాత నేరస్తుల ఇండ్లలో సోదాలు చేయడానికి ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేయడం జరిగింది. అవి

1. కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాగజ్నగర్ టౌన్ ఇన్స్పెక్టర్ గారు
2. ఇస్గం పోలీస్ స్టేషన్ పరిధిలో కాగజ్నగర్ రూరల్ సిఐ మరియు ఎస్సై ఇస్గాం గారు
3. పెంచికల్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై పెంచికల్పేట్ గారు
4. దహేగాం పోలీస్ స్టేషన్ పరిధిలో దహేగం ఎస్ఐ గారు
5. కాగజ్నగర్ రూరల్ పరిధిలో ఎస్సై కాగజ్నగర్ రూరల్

ప్రత్యేక టీములుగా ఏర్పాటు చేసి సోదాలు నిర్వహించడం జరిగింది. ఈ సోదాలలో భాగంగా ఇప్పటివరకు జిల్లాలో 7 కేసులలో 11 మంది నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది. ఈ 6 కేసులలో 3.112 కేజీ గంజాయి దీని విలువ 77050 రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

జిల్లాలోని చెక్పోస్టులలో సిబ్బంది పహారాతో పకడ్బందీగా 24%ఇ%7 చెక్ పోస్ట్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లాకు రాకుండా వివిధ శాఖల సమన్వయంతో 24 గంటల పర్యవేక్షణలో చెక్పోస్టును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంజాయి మరియు ఇతర నిషేధిత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలియజేశారు. విద్యార్థులు కానీ, పిల్లలు కానీ, తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులలో ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలు అయినట్లయితే వారి యొక్క వివరాలను ఈ నెంబర్కు 8712670523 ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. ఎవరైనా ముత్తు పదార్థాలకు బానిస అయినట్లయితే వారిని డి అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ ఇచ్చి మత్తు పదార్థాలను మానిపించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. గంజాయి మరియు ఇతర నిషేధితమత్తు పదార్థాలు పెంచిన,స్వీకరించిన, రవాణా చేసిన వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.మాదక ద్రవ్యాలను అరికట్టడం లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని, గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత జిల్లా కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పి సదయ్య , ఎస్బి సిఐ రాణా ప్రతాప్, అసిఫాబాద్ టౌన్ సిఐ సతీష్ ,ఎస్సై ప్రవీణ్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 26, (ప్రజాదర్బార్)

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికృష్ణతో కలిసి గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాల శాఖ అధికారులు, తహశీల్దార్లతో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. జిల్లాలో 262 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని, ఇందులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు 105, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 130, డి.సి.ఎం.ఎస్.కు 27 కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సమన్వయంతో పని చేసి వరిధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం నీడ, త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్. సౌకర్యాల కల్పనతో పాటు ఎలక్ట్రానిక్ కాంటా, గన్నీ సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. దళారీ వ్యవస్థను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర పొందేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కల్లాల్లో శుభ్రపర్చుకొని, తప్ప, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనలకు లోబడి తేమ శాతం ఉండేలా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు కొనుగోలు ప్రక్రియలో సందేహాలు, ఫిర్యాదుల కొరకు కంట్రోల్ రూమ్ నం.6303928682 లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి వాజిద్, జిల్లా మేనేజర్ గోపాల్, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజ్గిరి బిజెపి అసెంబ్లీ ప్రచార సెల్ కన్వీనర్గా రాందాస్ ధనరాజ్

మల్కాజిగిరి, ఏప్రిల్ 26, (ప్రజాదర్బార్): లోక్సభ ఎన్నికల సందర్భంగా బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ప్రచారము జోరుగా సాగుతున్న నేపథ్యంలో మల్కాజ్గిరి అసెంబ్లీ ప్రచార సెల్ కన్వీనర్ గా రాందాస్ ధనరాజ్ ను నియమించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నన్ను నమ్మి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈటెల రాజేందర్ ను గెలిపించడానికి కృషి, పట్టుదలతో సంవర్థవంతంగా పని చేస్తానని తెలిపారు.

అధికారులు ఎన్నికల విధుల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

వరంగల్-15 (ఎస్సీ) పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్

ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ:

లోక్ సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని వరంగల్-15 (ఎస్సీ) పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సూచించారు.శనివారం నాడు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని జనగామ అసెంబ్లీ సెగ్మెంట్ ను జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్,కంట్రోల్ రూమ్,1950 కాల్ సెంటర్ నిర్వహణ పనితీరును జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్,ఉప రిటర్నింగ్ అధికారి (భువనగిరి),అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ లతో కలిసి జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియా సెంటర్ ను సందర్శించి, మీడియా మానిటరింగ్ సర్టిఫికెట్ కమిటీ (MCMC) కి సంబంధించిన పెయిడ్ న్యూస్ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే సోషల్ మీడియా ద్వారా వస్తున్న ఫిర్యాదులపై ఆరా తీశారు.పత్రికల్లో వస్తున్న వార్తలను,టీవీల్లో వస్తున్న వార్తలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.అనంతరం కంట్రోల్ రూమ్ ను సందర్శించి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ (FST),వీడియో సర్వేలెన్స్ టీం (VST),స్టాటిక్ సర్వేలెన్స్ టీం (SST)ల పనితీరును సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు.సీ-విజిల్ కు సంబంధించిన ఫిర్యాదుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.1950 కాల్ సెంటర్ ను సందర్శించి,రిజిస్టర్ ను పరిశీలించారు.ఈ మేరకు నమోదైన కాల్స్ అన్నింటినీ పర్యవేక్షించి,వచ్చే ప్రతి కాల్ కు తక్షణం స్పందించాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని సిబ్బందిని ఆదేశించారు.జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా చెక్ పోస్టులు (3) ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు,అదే విధంగా వీడియో సర్వేలెన్స్ టీమ్ లు జీపీఎస్ ద్వారా మానిటరింగ్ చేస్తున్నట్లు ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ కు ఎన్నికల అధికారి, కలెక్టర్ వివరించారు.ఈ పరిశీలనలో డిపిఆర్ఓ శ్రీనివాసరావు,ఈడీఎం దుర్గారావు,సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39
Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com